సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 169

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | మంగళవారం 16 జూన్ 2026

Published from Hyderabad, Vijayawada.

## భారత్, స్లోవేకియా బంధాలకు కొత్త అధ్యాయం



- రెండు దేశాల మధ్య "సమగ్ర భాగస్వామ్యం"
- కార్మిక వలసలపై అవగాహన ఒప్పందం
- రాబర్ట్ ఫికోతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ,జూన్15(సాక్ష్యం): భారత్, స్లోవేకియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెట్టాయి. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను "సమగ్ర భాగస్వామ్యం" (కాంప్రెహెన్సివ్ పార్ట్‌నర్‌షిప్) స్థాయికి పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో

మిగతా 2 లో..



## ధాన్యం సేకరణలో కేంద్రం ప్రేక్షకపాత్ర

- మద్దతు ధరలు ప్రకటించి మిన్నకుంటోంది
- జొన్న, మొక్కజొన్నలను ఎంఎస్‌పి పరిధిలోకి తేవాలి
- కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల

హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు.

మిగతా 2 లో..



## సుందర్ పిచాయ్‌కు చేదు అనుభవం

**స్టాన్‌ఫోర్ట్ వర్సిటీలో ప్రసంగిస్తుండగా విద్యార్థుల నిరసన**
**ప్రసంగాన్ని బయాకాట్ చేస్తూ వెళ్లిపోయిన విద్యార్థులు**

శాన్‌ఫ్రాన్సిస్కో,జూన్15(సాక్ష్యం): గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌కు చేదు అనుభవం ఎదురైంది . ఆయన ప్రసంగించేందుకు వేదిక పైకి రాగానే పలువురు స్టాన్‌ఫోర్డ్ విద్యార్థులు వాకౌట్ చేశారు. విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ వ్యతిరేకత

మిగతా 2 లో..



## పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

- బిజెపి కుట్రలో పావుగా మారిన పవన్
- ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై మాట్లాడితే ఊరుకోం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ హెచ్చరిక

హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి

మిగతా 2 లో..

# నిధులు విడుదల చేయిస్తారా, లేదా?

- **మెట్రో విస్తరణకు మోకాలడ్డిన కిషన్ రెడ్డి**
- హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి
- కేసీఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
- ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా కిషన్ రెడ్డి విఫలం
- ఎల్అండ్‌టికి రుణ బదలాయింపును అడ్డుకున్న పెద్దమనిషి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
- మోడీ హామీల అమలుపై చెప్పండి.. నేను రాజీనామాకు సిద్ధం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు

"ఫేస్-1 మెట్రోను మేము కొనుగోలు చేసుకుంటున్నాం. మా డబ్బులే కట్టుకుంటున్నాం. మా గ్యారంటీనే ఇచ్చాం. మా కర్మ బాగలేక ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పోరేషన్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ దగ్గర అప్పుకు మొత్తం ఒప్పందాలు, సంతాకాలు చేసుకున్నాం. నిధుల విడుదలకు ఈరోజు చివరి రోజు. మరి ఈరోజు విడుదల చేస్తావా? చెయ్యవా? కిషన్‌రెడ్డి. 5 గంటల వరకు బ్యాంక్ ఉంటుంది. ఇది మొదటిది. రెండవది ఫేస్-2 కి 122 కిలోమీటర్లకు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం తీసుకుంటదా? తీసుకోదా? ఒకవేళ తీసుకోకపోతే మాకు ఎల్ ఓసీ ఇవ్వండి. హెచ్ఎమ్ఆర్ఎల్ నుంచి మేమే సేమ్ అదే ఐఆర్ ఎఫ్ నుంచి సేమ్ లోన్ తెచ్చుకుని సేమ్ మెట్రో విస్తరించుకుని ప్రజలకు మెట్రోను అంకితం చేస్తాం. ఇంతకుమించి నాకు నీకు గట్టు పంచాయితీ ఏ పంచాయితీ లేదు. మీ పట్ల నాకు గౌరవం ఉంది" రేవంత్ రెడ్డి, సీఎం



హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా

మిగతా 5 లో..

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

- కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేకపోయాయి
- అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- మీడియా, డిజిటల్ మీడియాతో చేసిన పనులకు ప్రాచుర్యం
- క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
- ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను

మిగతా 5 లో..



## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

- తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- రైతులు వాటినే పండించేలా సరైన దిశానిర్దేశం
- మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
- ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి సూచనలు

హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే

మిగతా 5 లో..

## మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

### మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.




### మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ **(https://udgam.rbi.org.in)** లో చూడండి.

క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి

మరిన్ని వివరాల కోసం, **https://rbikehtahai.rbi.org.in**ని సందర్శించండి
అభిప్రాయం కోసం, **rbikehtahai@rbi.org.in**కు వ్రాయండి.

**అధికారిక వాట్సాప్ నం.** 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

ఓపెన్ కాస్ట్‌ల విస్తరణతో సంస్థకు నష్టం

సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి

కార్మికుల హక్కులకోసం హెచ్ఎంఎస్‌తో కలసి పోరాటం


బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత

మంచిర్యాల,జూన్15(సాక్ష్యం): సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న

మిగతా 5 లో..

# తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్'

## రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల

మిగతా 5 లో..

### తెలంగాణలో మోగిన బడిగంటలు

- రాష్ట్రవ్యాప్తంగా తెరుసుకున్న స్కూళ్లు
- మళ్లీ రెడెక్కిన బస్సులు, ఆటోలు
- విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): వేసవి సెలవులు ముగియడంతో సోమవారం స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ఇంటికే పరిమితం అయిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు.

మిగతా 5 లో..

# సైక్లింగ్ డేకు శ్రీకారం చుట్టిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

సాక్ష్యం , విశాఖపట్నం

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో ప్రతి సోమవారాన్ని స్వచ్ఛందంగా "సైక్లింగ్ డే" గా ఆచరించాలని నిర్ణయిస్తూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం తన అధికారిక నివాసం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు సైకిల్‌పై ప్రయాణించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొని సైకిళ్లపై కార్యాలయాలకు చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్



మాట్లాడుతూ, కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు, ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ లక్ష్యాలతో ప్రతి సోమవారాన్ని "సైక్లింగ్ డే"గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీవీఎంసీలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు వీలైనంత మేరకు ప్రతి సోమవారం సైకిళ్లపై కార్యాలయాలకు రావాలని సూచించారు. సైక్లింగ్ వల్ల శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఊబకాయం తగ్గి జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే వాహనాల వినియోగం తగ్గడం ద్వారా వాయు కాలుష్యం తగ్గి, ఇంధన పొదుపు సాధ్యమవుతుందని వివరించారు. విశాఖ నగర ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా ఆచరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. రోజువారీ జీవితంలో సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రకృతి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. భావిత రాలకు పచ్చదనంతో కూడిన, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన విశాఖను అందించడం అందరి సామాజిక బాధ్యత అని అన్నారు. "గ్రీన్ వైజాగ్ – హెల్తీ వైజాగ్" లక్ష్య సాధనలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకుని సైక్లింగ్‌ను ఉద్యమంగా మార్చాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పిలుపునిచ్చారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఆలిమ్కో సహాయక పరికరాల పంపిణీ

సాక్ష్యం , విశాఖపట్నం.

పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ ఏడిఐపి పథకం కింద ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు ఆలిమ్కోసహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని 11 భవిత కేంద్రాలకు చెందిన



114 మంది ప్రత్యేక అవసరాల విద్యార్థులకు రూ.9,08,674 విలువైన 141 సహాయక పరికరాలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, హియరింగ్ ఎయిడ్లు, వాకర్లు, క్రచ్‌లు, రోలేటర్లు తదితర పరికరాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి, స్వావలంబన, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న సేవలు, సదుపాయాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏ వైకల్యం కూడా విద్యార్థుల ప్రతిభకు, అభివృద్ధికి ఆటంకం కాకూడదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక అవసరాల విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, విద్యపై దృష్టి సారించి తమలోని నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ పంపిణీ చేసిన సహాయక పరికరాలను పిల్లలు నిరంతరం ఉపయోగించేలా చూడాలని, వాటి ద్వారా శారీరకంగా, మానసికంగా మరింత అభివృద్ధి చెందే అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు సమన్వయ కర్త డా. జె. చంద్రశేఖర్ రావు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ పద్మావతి, జిల్లా సమగ్ర విద్య సమన్వయకర్త యు. నీరజ, సమగ్ర శిక్ష అధికారులు సీహెచ్. శ్రీనివాసరావు, జి. లక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ తొలి బోర్డు సమావేశం

సాక్ష్యం , విశాఖపట్నం

రాష్ట్రంలో చలనచిత్ర, టెలివిజన్, నాటక రంగాల సమగ్రాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించే దిశగా ఆంధ్రప్రదేశ్ ఫిలిం, టెలివిజన్ మరియు నాటకరంగ అభివృద్ధి సంస్థ నూతన పాలకవర్గం తొలి బోర్డు సమావేశం



సోమవారం విజయవాడలో నిర్వహించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. ఛైర్మన్ పి. భరత్ భూషణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిత్ర పరిశ్రమకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, చిత్రీకరణకు అనుకూల వాతావరణం సృష్టించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే గతంలో ప్రకటించిన నంది అవార్డులు, భవిష్యత్తులో నిర్వహించనున్న నంది అవార్డుల ప్రదానోత్సవానికి సంబంధించిన విధివిధానాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. బోర్డు సభ్యుడు చిక్కాల మెహర్ రమేష్ కుమార్‌ను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కళాకారులు, సాంకేతిక నిపుణులు, నిర్మాతలకు మరింత ప్రోత్సాహం అందించేలా కార్పొరేషన్ కార్యాచరణ కొనసాగుతుందని విశ్వనాథన్ పేర్కొన్నారు.

# పారిశ్రామిక, ఉద్యానవన అభివృద్ధికి పాల్నాడు సిద్ధం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

సాక్ష్యం , విశాఖపట్నం.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి, పాల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం రెండో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం నరసరావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ, వెలుగు సంస్థల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల కింద లబ్ధిదారులకు సబ్సిడీపై ఆటోరిక్షాలను అందజేశారు.

ఈ సందర్భంగా వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన మంత్రి, గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతా పింఛన్ల కోసం ఏటా సుమారు రూ.33 వేల కోట్లు వ్యయం చేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' పథకం కింద ఒకే రోజులో రూ.10 వేల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు



రూ.8,900 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా డీఎస్సీ నియామకాల ద్వారా 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఏడాదికి మూడు ఉచిత ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన మంత్రి, అమరావతి రాజధాని ప్రాజెక్టు, పోలవరం సాగునీటి ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టులు ఆ ప్రభుత్వ హయాంలో వెనుకబడినట్లు ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడంతో సాగునీటి అవకాశాలతో పాటు అనుబంధంగా నిర్మించాల్సిన 920 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుపై కూడా ప్రతికూల ప్రభావం పడిందని పేర్కొన్నారు.

విద్యుత్ రంగంపై మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఆరోపించిన మంత్రి, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా వినియోగదారులపై ఎలాంటి అదనపు భారం మోపలేదని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల స్థిరీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాయలసీమ, పాల్నాడు ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పాల్నాడులో రెండు కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, ఈ ప్రాంతాన్ని ఉద్యానవన పంటల కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు కొత్త పరిశ్రమలను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్లు, గృహ నిర్మాణ ప్రయోజనాలను త్వరలో అందజేస్తామని మంత్రి ప్రకటించారు.

# రెండేళ్లలో మహిళా, శిశు, గిరిజన సంక్షేమ రంగాల్లో అపూర్వ ప్రగతి: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

సాక్ష్యం , విశాఖపట్నం.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో మహిళా, శిశు, గిరిజన సంక్షేమ రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత కల్పించి



గత రెండేళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సంక్షేమం అనేది కేవలం ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాదని, ప్రతి మహిళకు భద్రత, ప్రతి చిన్నారికి పోషకాహారం, ప్రతి గిరిజన కుటుంబానికి అభివృద్ధి అవకాశాలు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 56,746 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య సేవలు, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 20 లక్షల మంది లబ్ధిదారులు ఈ సేవలను పొందుతున్నారని వెల్లడించారు. అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ 5,389 మంది టీచర్లు, 5,287 మంది ఆయాలను నియమించి 11 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల విస్తరణకు రూ.100 కోట్ల వ్యయంతో తాగునీటి సదుపాయాలు, ఆర్‌వో ప్లాంట్లు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, వంట సామగ్రి తదితర సదుపాయాలు కల్పించినట్లు మంత్రి వివరించారు. అలాగే రూ.72 కోట్లతో అంగన్‌వాడీ సిబ్బందికి 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేసి సేవలను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వన్‌స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేసి న్యాయ, వైద్య, మానసిక సహాయంతో పాటు పోలీసు సేవలను ఒకే వేదికపై అందిస్తున్నట్లు చెప్పారు. గత రెండేళ్లలో 3,393 బాల్య వివాహాలను అడ్డుకున్నామని మంత్రి వెల్లడించారు. గిరిజన సంక్షేమ రంగంలో రాష్ట్రవ్యాప్తంగా 2,715 విద్యాసంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పోషకాహారం, స్టేషనరీ సామగ్రి అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సికిల్ సెల్ అనీమియా నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు ముగింపు పలికే లక్ష్యంతో రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నామని, గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధి కోసం కాఫీ, మిరియాలు, పసుపు వంటి వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ ట్రైకార్ రుణాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# మోదీ 12 ఏళ్ల పాలనలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ఏఐఐఎంఎస్ మంగళగిరి నిదర్శనం: లంకా దినకర్

సాక్ష్యం , విశాఖపట్నం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 ఏళ్ల పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ఆరోగ్య రంగంలో విశేష పురోగతి సాధించామని, అందుకు ఏఐఐఎంఎస్ మంగళగిరి ఒక నిదర్శనమని ట్వంటీ పాయింట్ ప్రోగ్రామ్ (వికసిత భారత్ – స్వర్ణ ఆంధ్రప్రదేశ్) చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రజాకేంద్రిత అభివృద్ధి కార్యక్రమాల ప్రభావాన్ని తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన ఏఐఐఎంఎస్ మంగళగిరిని సందర్శించారు. ఏఐఐఎంఎస్ ఇన్‌చార్జి డైరెక్టర్, డీన్ (రిసెర్చ్) డాక్టర్ జాయ్ ఘోషల్, డీన్ (అకాడమిక్) డాక్టర్ దేశు రామ్ మోహన్, వివిధ విభాగాల సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్లు లంకా దినకర్‌కు వైద్య సేవల పురోగతిని వివరించారు. అత్యాధునిక పరికరాలతో అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించడంతో పాటు, రోగులు మరియు వారి సహాయకులతో మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఏఐఐఎంఎస్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2015లో కేంద్ర ప్రభుత్వం రూ.1,618 కోట్ల వ్యయంతో 183 ఎకరాల్లో ఏఐఐఎంఎస్ మంగళగిరి నిర్మాణాన్ని ప్రారంభించిందన్నారు. 2019లో ప్రజలకు సేవలు ప్రారంభించిన ఈ సంస్థ, అప్పట్లో దేశంలోని ఏఐఐఎంఎస్‌లలో చివరి స్థానంలో ఉండగా, ప్రస్తుతం 8వ స్థానానికి ఎదిగిందని తెలిపారు. కేవలం రూ.10 రిజిస్ట్రేషన్ ఫీజుతో రోజుకు సగటున 4 వేల మంది ఓపీ రోగులకు సేవలు అందుతున్నాయని అధికారులు తెలిపారు. 2025–26లో 9.85 లక్షల మంది ఓపీ సేవలు పొందగా, మొత్తం 35.26 లక్షల మంది 2019 నుంచి ఇప్పటి వరకు ప్రయోజనం పొందారు. ఏఐఐఎంఎస్‌లో ఇప్పటి వరకు 22,081 ప్రధాన శస్త్రచికిత్సలు, 9,238 చిన్న శస్త్రచికిత్సలు నిర్వహించి మొత్తం 31,319 ఆపరేషన్లు పూర్తిచేశారు. 35 పడకల డయాలసిస్ విభాగం ద్వారా 16,586 మంది రోగులకు సేవలు అందించారు. రేడియాలజీ విభాగంలో రోజుకు 600–700 ఎక్స్‌రేలు, 250–300 అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్యాన్సర్ రోగులకు ఇప్పటివరకు 6,225 రేడియేషన్ చికిత్సలు అందించగా, రూ.33 కోట్ల వ్యయంతో పీఈటీ స్కాన్, స్పెక్ట్ స్కాన్, రేడియోథెరపీ సదుపాయాలు ఏర్పాటు చేశారు. రోజుకు 80కి పైగా ఎంఆర్ఐలు, 130కి పైగా సీటీ స్కాన్లు నిర్వహిస్తున్నారు. 38 ప్రయోగశాలల ద్వారా ఇప్పటివరకు 66.23 లక్షలకు పైగా నిర్ధారణ సేవలు అందించగా, 2025–



26లోనే 21.85 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారు. అమృత్ పథకం, జనఔషధి కేంద్రం ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద 3.86 లక్షల హెల్త్ ఐడీలు జారీ చేయగా, 25.52 లక్షల ఆరోగ్య రికార్డులను అనుసంధానం చేసి, 10.42 లక్షల రికార్డులను డిజిటలైజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మౌలిక వసతుల అంశంపై లంకా దినకర్ మాట్లాడుతూ, 2019–2024 మధ్య కాలంలో ఏఐఐఎంఎస్‌కు అవసరమైన యాక్సెస్ రోడ్డు, నీటి సరఫరా సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అయితే 2024లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో ఆసుపత్రి పనితీరు మరింత మెరుగుపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిట్రా శివనారాయణ, మేకల లక్ష్మణ్, నవనీత్ రెడ్డి, తుల్లి మిల్లి రామకృష్ణ, పంచుమర్తి ప్రసాద్, మునగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు

సాక్ష్యం , విశాఖపట్నం.

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మరో ప్రతిష్ఠాత్మక జాతీయ గుర్తింపు లభించింది. దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన ప్రకృతి దృశ్యాల ప్రాంతంగా అరకు లోయకు 'ఇండియన్ రూట్స్ – ఎడిటర్స్ ఛాయిస్' విభాగంలో "మోస్ట్ ఇన్‌స్టాగ్రామబుల్ ల్యాండ్‌స్కేప్" అవార్డు లభించింది. కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా నిర్వహించిన విస్తృత ప్రచారం, ఇన్‌ఫ్లూయెన్సర్ల సహకారంతో చేపట్టిన ప్రమోషన్లు ఈ గుర్తింపుకు దోహదపడ్డాయని అధికారులు పేర్కొన్నారు.గోవాలో నిర్వహించిన జాతీయ పర్యాటక సదస్సులో ఏపీ టూరిజం అథారిటీ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ పద్మారాణి శీలా "ది ఆంధ్ర మోడల్ ఫర్ టూరిజం" అంశంపై ఇచ్చిన ప్రజెంటేషన్‌కు విశేష స్పందన లభించింది. రాష్ట్రంలో అనుభవపూర్వక పర్యాటకాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆమె వివరించారు. సదస్సులో ఏర్పాటు చేసిన ప్రత్యేక అరకు కాఫీ



స్టాల్ సందర్శకులను ఆకట్టుకోగా, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజుతో పాటు పలువురు ప్రముఖులు అరకు కాఫీ రుచులను ఆస్వాదించి ప్రశంసించారు. ఈ అవార్డు రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహాన్నిస్తుందని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పద్మావతి హర్షం వ్యక్తం చేశారు.

# సింగపూర్ ప్రధానితో సీఎం చంద్రబాబు భేటీ

సాక్ష్యం , విశాఖపట్నం.

రెండు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో సుమారు అరగంట పాటు జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్–సింగపూర్ మధ్య ఆర్థిక,



సాంకేతిక, విద్యా, మౌలిక సదుపాయాల రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యంతో పండించిన ఉద్యాన పంటలు, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి లారెన్స్ వాంగ్‌ను కోరారు. ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమాణాలతో సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు వంటి రంగాల్లో విశ్వవిద్యాలయాల పరిశోధనలకు సహకారం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సెమీకండక్టర్ తయారీ ఎకోసిస్టమ్ అభివృద్ధి, నైపుణ్య శిక్షణ (కెపాసిటీ బిల్డింగ్)లో సింగపూర్ మద్దతు కోరారు. అమరావతి సహా రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో అర్బన్ గవర్నెన్స్ మెరుగుదలకు సింగపూర్ సహకారం అవసరమని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణాల పురోగతిపై సింగపూర్ ప్రధాని ప్రత్యేక ఆసక్తి కనబరిచినట్లు తెలిసింది. రాజధానిలో చేపడుతున్న మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రిని అడిగి తెలుసుకున్నారు. అమరావతి దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరాల్లో ఒకటిగా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు, జనాభా నిర్వహణ విధానాలు, అందుబాటులో గృహ నిర్మాణం, చిన్నారుల సంరక్షణ వంటి అంశాలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం వివరించారు. భారత్‌లో సేవల రంగంతో పాటు తయారీ, సరఫరా శృంఖల రంగాలు కూడా వేగంగా విస్తరిస్తాయని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు.

## వరల్డ్ మాస్టర్స్ క్రీడల్లో విశాఖ పారా అథ్లెట్లకు పతకాల పంట

సాక్ష్యం , విశాఖపట్నం

థాయ్‌లాండ్‌లోని శ్రీరాచాలో ఏప్రిల్ 17 నుంచి 19 వరకు వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ పారా పికిల్‌బాల్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్స్–2026లో భారత పారా అథ్లెట్లు విశేష ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్, స్విమ్మింగ్, పారా



పికిల్‌బాల్ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో విశాఖపట్నానికి చెందిన క్రీడాకారులు పలు పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారు. వీల్‌చైర్ విభాగంలోని పారా అథ్లెటిక్స్ షాట్‌పుట్ ఎఫ్–52 కేటగిరీలో విశాఖకు చెందిన సురవరపు సుబ్బారావు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. అదే విధంగా జావెలిన్ త్రో ఎఫ్–52 విభాగంలో స్వర్ణ పతకం సాధించగా, ఎఫ్–54 విభాగంలో కోన యేసుబాబు రజత పతకాన్ని గెలుచుకున్నారు. పారా పికిల్‌బాల్ పోటీల్లోనూ విశాఖ క్రీడాకారులు సత్తా చాటారు. వీల్‌చైర్ సింగిల్స్ పీపీ–52 విభాగంలో సురవరపు సుబ్బారావు స్వర్ణ పతకం సాధించారు. డబుల్స్ పీపీ–54 విభాగంలో కోన యేసుబాబు, ఎం. నళిని రాజశేఖర్ జోడీ కాంస్య పతకాలను అందుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌ను డబ్ల్యూఎంఎస్ఎఫ్ సైక్లింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ అలన్ బైర్డ్ ప్రారంభించగా, ఐపీపీఏ ప్రధాన కార్యదర్శి రఘుకుమార్ రాఘవేలు అధ్యక్షత వహించారు. పోటీల ఫలితాలను నిర్వహణ కార్యదర్శి డానియల్ కైర్న్‌క్రాస్ అధికారికంగా ప్రకటించారు. ఇదిలా ఉండగా, పతక విజేతలు సురవరపు సుబ్బారావు, కోన యేసుబాబు సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. అభిషిక్త్ కిశోర్ను కలిసి ఆయన ఆశీస్సులు పొందారు. పారా క్రీడాకారులకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) ద్వారా ప్రోత్సాహక నగదు అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అంతర్జాతీయ వేదికపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తూ విశాఖ క్రీడాకారులు సాధించిన ఈ విజయాలు రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచాయని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు



రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడానికి హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మనం కలిసి పనిచేశాం. నేను ఎక్కడున్నా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాడాను. గతంలో మెడికల్ బోర్డు కోసం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడించిన చరిత్ర మనది. కానీ ఈ ప్రభుత్వంలో.. సర్వసాధారణంగా జరగాల్సిన పనుల కోసం కూడా కార్మికులు రో÷-డడెక్కి పోరాడాల్సి వస్తోంది అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలు.. ఇక్కడికి వచ్చి కార్మికులకే వినతిపత్రాలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కవిత మండిపడ్డారు. ఐటీ సమస్యలను తీర్చడంలో, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడున్న కార్మికుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నారని.. కానీ వారి పిల్లల చదువుల కోసం సరైన స్కూళ్లు, వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులు లేవని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అన్నింటిలో ప్రైవేట్‌ను తీసుకొచ్చి వైద్యాన్ని ఖరీదు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే.. కార్మికుల రక్షణ కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం 'తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం' అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చిందని కవిత ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ స్థాయిలో, జేబీసీసీ లో కార్మికుల హక్కుల కోసం హెచ్.ఎమ్.ఎస్. అధ్యక్షుడు రియాజ్‌తో కలిసి టిఆర్ఎస్. సంయుక్తంగా, రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీ స్థాపించాక సింగరేణిలో ఇదే తన మొదటి యాత్ర అని పేర్కొంటూ.. కార్మికుల దీవెనలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని కవిత కాంక్షించారు.

## తగ్గిన సింగరేణి బొగ్గు నిల్వలు

### తెలంగాణ, ఏపీలలో కనీస నిల్వల కొరత
### కేంద్ర విద్యుత్ మండలి నివేదికలో వెల్లడి

హైదరాబాద్,జూన్15(సాక్ష్యం): ఎల్‌నినో ప్రభావం, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినంత బొగ్గు థర్మల్ ప్లాంట్లకు సరఫరా కావడం లేదు. తెలంగాణ, ఏపీ, గుజరాత్, పలు ఇతర రాష్ట్రాల థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు కనీస స్థాయికన్నా దారుణంగా పడిపోయాయని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తాజా నివేదికలో స్పష్టం చేసింది. జూన్ 13 నాటికి తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ(జెన్‌కో) ప్లాంట్లలో ఉండాల్సిన కనీస నిల్వ 25.54 లక్షల టన్ను(ఎల్‌టీ)లకు గాను 24 శాతం (6.09 ఎల్‌టీ) మాత్రమే ఉంది. ఏపీ జెన్‌కో ప్లాంట్లలో ఉండాల్సిన కనీస నిల్వ 18.20 ఎల్‌టీ ఉండాలి. కానీ 20 శాతం అంటే 3.64 లక్షల టన్నుల నిల్వలే అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న డిమాండ్‌కు విద్యుదుత్పత్తి జరగాలంటే థర్మల్ కేంద్రాలకు నిరంతరమైన బొగ్గు సరఫరా అత్యంత కీలకమైనది. తెలంగాణలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో



3,200 మెగావాట్ల సామర్థ్యమున్న 4 యూనిట్లలో ఇప్పటికే వాణిజ్య ప్రాతిపాదికన విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. కానీ జూన్‌లో 21 శాతం ఈ నెలలో మాత్రం కేంద్రంలో 21 శాతమే విద్యుదుత్పత్తి చేసినట్లు సీఈఏ తెలిపింది. యాదాద్రికి రోజుకు 43,700 టన్నుల బొగ్గును చేయాలి. కానీ ఈ నెల 13న మాత్రం 13,500 టన్నులు మాత్రమే వచ్చింది. దేశవ్యాప్తంగా కనీస నిల్వలుగా ఎప్పుడూ 11.32 లక్షల టన్నులు ఉండాలి. కానీ ప్రస్తుత నిల్వలు 18 శాతం మాత్రమే ఉంది. దేశంలోనూ ఎక్కడ ఇంత తక్కువ బొగ్గు నిల్వలు లేవని ఈ నివేదిక చెబుతోంది. యాదాద్రికి అవసరమైన జీ 9 గ్రేడ్ బొగ్గు పంపాలని సింగరేణిని పలుసార్లు అడిగినప్పటికీ సరఫరా చేయడం లేదని జెన్‌కో వర్గాలు తెలిపాయి. దేశంలో అన్ని బొగ్గు సంస్థలు నెలవారీ ఉత్పత్తి, సరఫరా, విక్రయం, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు ఆయా సంస్థల వెబ్‌సైట్‌లో పెట్టడం ఆనవాయితీగా ఉంది. కానీ సింగరేణి సంస్థ మాత్రం ఫిబ్రవరి నుంచి వెబ్‌సైట్‌లో వివరాలు పోస్ట్ చేయడం నిలిపివేసింది. గత ఐదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా సిగరేణి ఉత్పత్తి గతేడాది 58 మిలియన్ టన్నులకు పడిపోయింది. నెలవారీ నివేదికలకు సంబంధించిన ఉత్పత్తి, సరఫరా వివరాలలో నివేదికలో లేని నిల్వలున్నాయనే ఆరోపణతో వెబ్‌సైట్లో పెట్టకూడదని ఉన్నతాధికారి ఆదేశించినట్లు సమాచారం. తెలంగాణ థర్మల్ కేంద్రంలో కనీస నిల్వలు లేవని బొగ్గు సరఫరా పెంచాలని సీఈఏ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది.

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్'



మొదటిపేజీ తరువాయి..

వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

# నిధులు విడుదల చేయిస్తారా, లేదా?



మొదటిపేజీ తరువాయి..

నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేస్తారా? అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసరగా, సవాల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. 'మోదీ హామీల లెక్క తేల్చండి.. ఆ తర్వాత నా రాజీనామా గురించి మాట్లాడండి' అంటూ ప్రతి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దేశ ప్రజలకు ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, విదేశాల్లోని నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి భారతీయుడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని మోదీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీలు ఎంతవరకు అమలయ్యాయో దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, ప్రతి ఖాతాలో రూ.15 లక్షల జమ వంటి కీలక హామీలు నెరవేర్చకపోయినా వాటిపై ఎవరూ ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. తన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కిషన్‌రెడ్డి ముందుగా వీటికి సమాధాని చెప్పాలని నిలదీశారు. ఎన్నికల హామీలు అమలు కాలేదనే కారణంతో ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధపడితే, తాను కూడా తన కేబినెట్‌ను రద్దు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సీఎం స్పష్టం చేశారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

మొదటిపేజీ తరువాయి..

కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే సమీక్ష జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలకు రాష్ట్ర స్థాయి నుంచి ప్రతి జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించి, ఆ జిల్లాకు పంపించాలని చెప్పారు.



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు. ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం స్పెషలాఫీసర్ ఆ జిల్లా కలెక్టర్ కలిసి అన్ని విభాగాల్లో 99 రోజుల పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ పథకాలపై వచ్చిన స్పందనలన్నింటినీ సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఈ ప్రగతి నివేదికలను విడుదల చేయాలని చెప్పారు. జిల్లాలతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుకున్న లబ్దిదారులు, ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉంచాలని చెప్పారు.

తాను ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సీఎం అధికారులను ఆరా తీశారు. నియోజకవర్గాల వారీగా ముఖ్యమంత్రి హామీల పురోగతిపై నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు. ÷ూజ్యసభ ఎంపీ వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి..

రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై



ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సాహకాలని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణను అధిక విలువ కలిగిన వరి ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. రైతు ఆదాయం పెంపు, మార్కెట్ అనుసంధానానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించామని అన్నారు. రైతులకు మెరుగైన ధరలు వచ్చేలా మార్కెట్ డిమాండ్ ఆధారిత వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు.

## తెలంగాణలో మోగిన బడిగంటలు

మొదటిపేజీ తరువాయి..

ఉదయమే మళ్లీ ఆటోలు, బస్సులు రయ్‌మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూళ్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. పాఠశాలలకు తొలిరోజు వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం



పలికారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులతో బోసిపోయిన పాఠశాలలు సందడిగా మారాయి. తెలంగాణలో పాఠశాలలు తెరచుకోవడంతో తల్లిదండ్రులు మళ్లీ బిజీ అయ్యారు. కొత్త పుస్తకాలు.. ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి నెలకొంది. ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా అల్పాహారాన్ని అందించనున్నారు. తొలి రోజే పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పాఠశాలకు వచ్చింది. తోటి క్లాస్‌మేట్స్ ఎవరూ లేకపోవడంతో ఆ విద్యార్థిని ఒంటరిగానే క్లాస్ రూంలో కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావిస్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలోచించి ఈ నెల 17న బుధవారం, 19న శుక్రవారం ప్రారంభించేందుకు నిర్ణయించాయి.

### తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

హైదరాబాద్,జూన్ 15(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీ



నారాయణఖేడ్, జూన్ 15:( సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ మండలం హన్మంతరావుపేట్ ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు పుండ్లిక్, సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అందించిన పుస్తకాలను సక్రమంగా వినియోగించుకొని విద్యాభ్యాసంలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజే పాఠ్యపుస్తకాలు అందించడం వల్ల విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించే అవకాశం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు కొత్త పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకట్రావు, భగవాన్ దాస్, దేవి సింగ్, శ్రీకాంత్, శైలజ, నీరజ, పి.డి. విజయకుమార్, శివరాం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర

## ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం సరస్వతి



నర్సంపేట జూన్ 15 (సాక్ష్యం న్యూస్ ) :పర్యాటకులు, భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో జూన్ 20వ తేదీ (శనివారం) ఉదయం 3 గంటలకు 36 సీట్ల సూపర్ లగ్జరీ బస్సుతో మూడు రోజుల ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎం. సరస్వతి తెలిపారు. ఈ యాత్రలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, మహానంది, బనగానపల్లె, యాగంటి, జోగులాంబ అమ్మవారి ఆలయం (శక్తి పీఠం), అలాగే స్వర్ణగిరి క్షేత్రాలను సందర్శించే అవకాశం కల్పించనున్నారు. యాత్రకు ఒక్కో ప్రయాణికుడికి టికెట్ ధర 2,600 రూపాయలు నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు, పర్యాటకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని డిపో మేనేజర్ కోరారు. ముందస్తు సీట్ల బుకింగ్ కోసం 9704644543, 8688357107 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రకు పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల యాత్రికులు ముందుగానే తమ సీట్లను బుక్ చేసుకోవాలని డిపో మేనేజర్ అధికారులు తెలిపారు.

## తార్నాక డివిజన్‌లో ఘనంగా

# గండికోట విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, జూన్ 15 (సాక్ష్యం): తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు తార్నాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కాసుల సుదర్శన్ రెడ్డి, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు కాత విజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సంధ్యపోగు రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శులు బొట్టు సురేష్, సత్యనారాయణ, విక్రమ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎన్. శ్రీనివాస్ రావు, ఆలకుంట హరి, గ్రేటర్ జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు



రామకృష్ణ రెడ్డి, ఎంఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గండికోట ఆనంద్ కుమార్ పాల్గొని విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కిట్టు, రామారావు, ప్రసాద్ రావు, బాలకృష్ణ, రాజు చౌహాన్, నాగరాజు, రాజు, తరుణ్తో పాటు కాంగ్రెస్ నాయకులు వేముల



శ్రీనివాస్, వెంకటేష్, గోపి, శివ చెర్రీ, రాంచరణ్, గణేష్, కళ్యాణ్, రమేష్, గిరిబాబు, రవి, కన్నా, రవి కుమార్, రవితేజ, నవీన్, రోహిత్, అశోక్, బన్నీ తదితరులు హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గండికోట విజయ్ కుమార్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక

# శాఖ ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్సీ కోదండరాం

సికింద్రాబాద్,జూన్ 15 (సాక్ష్యం): వయోవృద్ధుల రక్షణ చట్టం-2007ను తెలంగాణలో సమర్థవంతంగా అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు వారి సంక్షేమం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కోరారు. ప్రపంచ వయోవృద్ధుల వేదింపుల అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆరోగ్య రంగంలో వచ్చిన పురోగతి, కుటుంబ నియంత్రణ విధానాల అమలు కారణంగా సమాజంలో సీనియర్ సిటిజన్ల సంఖ్య పెరుగుతోందని, అదే సమయంలో వారిపై వివక్ష, వేధింపులు, నిర్లక్ష్య ధోరణి కూడా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ప్రపంచ



వయోవృద్ధుల వేదింపుల అవగాహన దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. వయోవృద్ధులు నిర్లక్ష్యానికి గురైన సందర్భాల్లో ట్రిబ్యునళ్లను ఆశ్రయించి న్యాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమాజంలో వయోవృద్ధుల పట్ల గౌరవం పెంపొందేలా ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మసన చెన్నప్ప, అసోసియేషన్ అధ్యక్షుడు పి. నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చౌదరి, వివిధ జిల్లాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 18న జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"

- ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం

హైదరాబాద్, సాక్ష్యం న్యూస్ జూన్ 15: జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగాచిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# మామూళ్ల మత్తులో ఆర్మూర్ అబ్కారీ శాఖ

- ఫోన్ చేసిన స్పందించని సిఐ - విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ - ప్రతి మద్యం షాపు నుండి నెల నెల 25-30 వేల నజరానా

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూన్ 15: ఆర్మూర్ ఆప్కారి శాఖ మామూళ్ల మత్తులో తగుతుంది. ఆర్మూర్ పట్టణంతో పాటు సర్కిల్ పరిధిలోని పలు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులో నడుస్తున్నాయి. అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్నప్పటికీ ఆప్కారి శాఖ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది. ఆర్మూర్ పట్టణంలోని కింది బజార్, జురాయిత్ నగర్ వెళ్లే రోడ్డుతో పాటు మామిడిపల్లి, పెరికిట్లలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో మద్యం అర్ధరాత్రి వరకు విక్రయిస్తున్నారు. కింది బజార్ సమీపంలో కిరాణా దుకాణాలలో ఉప్పు,పప్పు తో సమానంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం. దీనికి తోడు పట్టణంలో గంజాయి విక్రయాలు కూడా జోరుగా సాగుతున్న ఏనాడు కూడా ఒక కేసు కూడా నమోదు చేసిన దాఖలాలు లేవు. సాయంత్రం ఏడు దాటిందంటే యువత గంజాయి మత్తులో పువ్వుతున్నారు. గల్లీ గల్లీలో యువత అర్ధరాత్రి వరకు గంజాయి సేవిస్తూ గల్లీలలో గలాటా సృష్టిస్తున్న ఆప్కారి శాఖ ఈనాడు తనిఖీలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉంది. ఇదిలా ఉంటే ఆర్మూర్ సర్కిల్ పరిధిలోని సుమారు 25 మద్యం షాపుల నుండి సరాసరి నెల నెల 25 వేల నుండి 30 వేల వరకు నజరాణాలు అందుతున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల నుండే కాకుండా బెల్ట్ షాపుల నుండి సుమారు 2000 నుండి 5000 వరకు నెలనెలా మామూలు అందుతున్నట్లు తెలిసింది. ఈ నజరానాలను స్థాయికి తగ్గట్లుగా సీఐ నుండి కానిస్టేబుల్ వరకు పంపిణీ జరుగుతున్నట్లు సమాచారం. ఇంత భారీ స్థాయిలో ముడుపులను తీసుకుంటున్న అధికారులు అక్రమ మద్యం దారులపై ఎలాంటి చర్యలు చేపడతారు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. పోలీస్ శాఖ వారు మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారే తప్ప, ఆప్కారి శాఖ ఏనాడు కూడా కేసులను నమోదు చేసినట్లు చూపడం లేదు. నిత్యం యువత గంజాయి, మద్యం మత్తులో పట్టణంలో అర్ధరాత్రి వరకు గలాటాలు సృష్టిస్తున్నారు. ఒకప్పుడు పట్టణంలోని టీచర్స్ కాలనీలో అద్దె భవనంలో అబ్కారీ శాఖ కార్యాలయం కొనసాగుతూ ఉండేది, కానీ పట్టణానికి దూరంగా ప్రభుత్వం అబ్కారీ శాఖకు సొంతభవనాన్ని నిర్వహించగా ఏదైనా పని నిమిత్తం ఆప్కారి శాఖ కార్యాలయానికి వెళ్లే వారి సంఖ్య తగ్గిపోయింది. దీనికి తోడు ఏదైనా విచారణ నిమిత్తం అధికారులకు ప్రజలకు వారధిగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం అధికారులకు సెల్ ఫోన్ లను అందించగా ఆ సెల్ ఫోన్ లకు ఎప్పుడు ఫోన్ చేసినా స్పందించకపోవడం తో ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. అవసరం ఉంటేనే లేదా ఏదైనా ఫిర్యాదు నిమిత్తం ఫోన్ చేస్తే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ లేపడం మహాభాగ్యంగా తయారయింది. ఇప్పటికైనా ఆప్కారి శాఖ కొంత మేల్కొని పనిచేస్తే బావుంటుందని ప్రజలు కోరుతున్నారు.

# యర్రగొండపాలెంలో టీడీపీ సునామీ

మార్కాపురం జిల్లా బ్యూరో : సాక్ష్యం యర్రగొండపాలెం గడ్డ టీడీపీ కంచుకోట అని మరోసారి చాటిచెప్పింది.ఎన్డీఏ కూటమి ప్రభుత్వ స్వర్ణయుగ పాలనకు రెండేళ్లు పూర్తయిన చారిత్రక సందర్భంలో,సోమవారం నియోజకవర్గ కేంద్రం పసుపుమయమైంది. ప్రజా నాయకుడు,భవిష్యత్ తరాల ఆశాజ్యోతి,కాబోయే శాసనసభ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు నేతృత్వంలో జరిగిన " రెండేళ్ల సుపరిపాలన విజయోత్సవ " మహాసభ ఓ ప్రభంజనాన్ని సృష్టించింది. ఎర్రగొండపాలెం మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణం జనసంద్రాన్ని తలపించగా,నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన కూటమి సైన్యం,డ్వాక్రా ఆడపడుచులు,యువ కిశోరాలు " జై చంద్రబాబు,జై ఎరిక్షన్ బాబు " జై పవన్ కళ్యాణ్ నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా చేశారు.ఎరిక్షన్ బాబు అంటే యర్రగొండపాలెం బ్రాండ్ గా మారింది.నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎరిక్షన్ బాబు పేరే మారుమ్రోగుతోంది.అర్ధరాత్రి అయినా,ఆపద అయినా " నేనున్నాను " అంటూ భరోసా ఇచ్చే నాయకుడిగా,నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా,అవినీతి మచ్చలేని ప్రజాసేవకుడిగా ఆయన సంపాదించుకున్న పేరు ప్రఖ్యాతులు అనిర్వచనీయం.ఆయన చిరునవ్వు వెనుక ఉన్న కార్యదక్షత,ప్రజల పై ఆయనకున్న అంతులేని ప్రేమే సోమవారం నాడు తలపెట్టిన యర్రగొండపాలెం గడ్డ పై టీడీపీని తిరుగులేని శక్తిగా నిలిపాయి. "ఎరిక్షన్ బాబు అంటే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్,నమ్మకానికి మరోపేరు "అని ప్రజలు గుండెల మీద చెయ్యి వేసుకుని చెబుతున్నారు.నిర్వహించిన సభలో సింహగర్జన చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు " భారతదేశానికే దిక్సూచి అయిన దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు విజన్, యువగళం నారా లోకేష్ గారి పోరాట పటిమతో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో పరుగులు పెడుతోందన్నారు.సంక్షేమం పేదల కళ్లల్లో ఆనందం నింపితే,అభివృద్ధి రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది.ఈ రెండింటినీ సమన్వయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన ఎన్డీఏ కూటమిదే " అని ఉద్ఘాటించగానే సభ హర్షధ్వానాలతో దద్దరిల్లింది."ఇది కేవలం రెండేళ్ల విజయోత్సవం కాదు..ఇది ప్రజా తీర్పుకు నిలువెత్తు నిదర్శనం.యర్రగొండపాలెం ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో నిలబెట్టడమే నా లక్ష్యం.ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో,







- ఎన్డీఏ రెండేళ్ల సుపరిపాలనకు బ్రహ్మరథం
- జనహృదయ చక్రవర్తి,కాబోయే ఎమ్మెల్యే గూడూరి ఎరిక్షన్ బాబు రాజసం
- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లబ్ధిదారులతో దద్దరిల్లిన సభా ప్రాంగణం

సంక్షేమంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపడమే నా ప్రాణం పోయే వరకు చేసే యజ్ఞం.మీ ఇంటి బిడ్డగా,మీ కుటుంబ సభ్యుడిగా మీ కష్టసుఖాల్లో తోడుంటా " అని ఎరిక్షన్ బాబు సభాముఖంగా ప్రతినబూనడంతో కార్యకర్తలు ఉద్వేగానికి లోనయ్యారు.రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న విజనరీ లీడర్ చంద్రబాబు కు, యువత భవితకు బంగారు బాటలు వేస్తున్న యువనేత లోకేష్ కు యర్రగొండపాలెం గడ్డ సలాం చేస్తోందని,వారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని స్వర్ణయుగంలోకి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.

**విశ్వసనీయ సమాచారం :**

గూడూరి ఎరిక్షన్ బాబు గారి నాయకత్వ పటిమ,నిస్వార్థ సేవా తత్పరతకు ముగ్ధులై వైసిపి నుండి వందలాది కుటుంబాలు,పలువురు కీలక నేతలు,మాజీ ప్రజాప్రతినిధులు అతి త్వరలోనే టీడీపీ కండువా కప్పుకోనున్నారు.ఎరిక్షన్ బాబు రాజకీయ వ్యూహం ముందు ప్రత్యర్థి పార్టీలు కోలుకోలేని దెబ్బతిన్నాయి.ఈ భారీ చేరికలతో నియోజకవర్గంలో టీడీపీ తిరుగులేని రాజకీయ శక్తిగా అవతరించనుంది. ఈ మహాసభలో ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం,బీజేపీ,జనసేన పార్టీల అగ్రనేతలు,రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామస్థాయి శ్రేణులు లక్షలాదిగా పాల్గొని విజయోత్సవాన్ని ప్రజా ఉత్సవంగా మార్చేశారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న ముఖ్యులలో భారతీయ జనతా పార్టీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు కృష్ణారావు,వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు చౌదరి,ఎర్రగొండపాలెం తెదేపా మండల కన్వీనర్ చిట్యాల వెంగల్ రెడ్డి, తె.దే.పా.సీనియర్ నాయకులు మూడమంచు.బాలయ్య యాదవ్ ,కంచర్ల.పెద్ద చెన్నయ్య గౌడ్ ,క్రియాశీల నాయకులు వేగినాటి శ్రీనివాసులు చౌదరి,ఎర్రగొండపాలెం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణ గౌడ్ ,తోట మహేష్ నాయుడు,జనసేన నాయకులు ఆకుల రమేష్ నాయుడు,కాకర్ల.కోటయ్య చౌదరి,శనగ నారాయణరెడ్డి,ఎర్రగొండపాలెం మాజీ మండల అధ్యక్షులు ఎం సి హెచ్ మంత్రు నాయక్, తెలుగుదేశం పార్టీ గిరిజన నాయకులు,మాజీ ఎస్ ఎల్ సి పి నెంబర్ చెవుల.అంజయ్య,నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మూడమంచు.గురవయ్య యాదవ్ ,దోర్నాల మండల కన్వీనర్ షేక్ మాబు,పట్టణ డీలర్ల అసోసియేషన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్),దొంత వెంకట్రావు గౌడ్,పెరుమళ్ళ. కిషోర్ బాబు,మాజీ వార్డ్ మెంబర్ చేదూరి కిషోర్ బాబు,అనుక్షణం శాంతి భద్రతల పర్యవేక్షణలో ఎర్రగొండపాలెం ఎస్సై దేవకుమార్ ,మరియు పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ శాఖల క్షేత్రస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకోవాలి: అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్

మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ ( జూన్.15) మహబూబాబాద్: మానవతా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్, పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారి సూచనల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ చేతుల మీదుగా జిల్లా జర్నలిస్టులు ఇండియన్ రెడ్



క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సేవలను అందించే అవకాశముంటుందని తెలిపారు. సేవా భావం కలిగిన ప్రజలు, యువత, ఉద్యోగులు, జర్నలిస్టులు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని పొందాలని కోరారు.కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నారు.

## రైతుల భూములకు రక్షణ కల్పించాలి

● బడే సులోచన పై చర్యలు తీసుకోవాలి





**ఏటూరు నాగారం, జూన్ 15, (సాక్ష్యం) :** మండలంలోని ఆకులవారిఘణపురం 209 సర్వే నెంబర్లు 1965 నుంచి సాగు చేసుకుంటున్న రైతుల భూముల్లో కొంత మంది ఆదివాసీలు అక్రమంగా కబ్జా చేస్తూ గుడిసెలు వేయడం జరిగిందని ఈ విషయం పై మాకు న్యాయం చేయాలని మాచర్ల వెంకటేశ్వర్లు, ఫయాజ్, సరి కొప్పుల శ్రీనివాస్ తదితర రైతులు ఐటిడిఏ పిఓకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం బాదిత రైతులు సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ బడే సులోచన ఐటిడిఏ ఉద్యోగి అయి ఉండి కూడా భూములు కబ్జా చేస్తూ రైతులను బెదిరింపులకు గురిచేస్తుంది. సులోచనతో పాటు పలకగంగ, బొల్లం సారయ్య, గొంది గౌరమ్మ, శమంతక మణి వీరి సభ్యులంతా ముఠాగా ఏర్పడి రైతుల భూముల్లో రాజ్యాంగం కల్పించిన చట్టాలను ఆసరాగ తీసుకుని రాత్రికి రాత్రే స్థానిక గిరిజనేత భూములలో షెడ్లు వేసి ఈ భూమి మాదే అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. చుట్టుపక్క మండలాల నుంచి అనేక మంది స్థానికేతర గిరిజనులను తీసుకొచ్చి ఉద్దేశ పూర్వకంగానే గిరిజన భవన్లో ఆశ్రయమిచ్చి వారిని భూముల మీదికి ఉసుగొలుపుతుందని రైతులు అన్నారు. పూర్వం నుండి మేము ఆ భూములను సాగు చేసుకుంటూ బతుకుతున్నామన్నారు. మా భూములకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని ఐటిడిఏ పీవో ఎదుట వారి గోడును వెళ్లబుచ్చుకున్నారు.

## ఈ పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వ ప్రోత్సహము అవసరం

**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ ( జూన్.15)** రాష్ట్రంలో గ్రామీణ ప్రజలకు డిజిటల్ సేవలు అందిస్తున్న ఈ-పంచాయత్ వ్యవస్థ పలు సమస్యలతో సతమతమవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు పదేళ్ల క్రితం గ్రామ పంచాయతీలకు సరఫరా చేసిన కంప్యూటర్లు కాలం చెల్లి తరచూ మొరాయిస్తుండటంతో జనన, మరణ ధృవపత్రాలు, మ్యుటేషన్లు, పన్నుల వసూళ్లు, భవన అనుమతులు తదితర సేవల నిర్వహణలో జాప్యం జరుగుతోందని వారు పేర్కొంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ-పంచాయత్ వ్యవస్థలో రాష్ట్రవ్యాప్తంగా 1450 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 32 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, ఇద్దరు స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, ఒక ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సేవలందిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ ఈ-గవర్నెన్స్ అప్లికేషన్లను పర్యవేక్షిస్తూ, ప్రజలకు డిజిటల్ సేవలు అందుబాటులో ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ, ఈ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. సాధారణ కార్యాలయ సమయాలకు అతీతంగా పనిచేస్తూ రాష్ట్రానికి అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి పంచాయతీ అవార్డులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఈ-పంచాయత్ సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదని సమాచారం. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి సిబ్బందికి గత మూడు నెలలుగా జీతాలు అందలేదని, జిల్లా మరియు గ్రామ స్థాయి సిబ్బంది కూడా జీతాల ఆలస్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసింది. డిజిటల్ పాలనలో రాష్ట్రం ముందంజలో నిలవడానికి కృషి చేస్తున్న ఈ-పంచాయత్ సిబ్బందికి తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత, పే స్కేలు లేకపోవడం పట్ల కూడా ఆందోళన వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వ హయాంలో కూడా ఈ సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రస్తుత ప్రభుత్వం అయినా స్పందించి ఈ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఇందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. డీఆర్డీఏ-ఐకేపీ (ఐ=ఇజా-×ఖూ) ఉద్యోగుల మాదిరిగా ఈ-పంచాయత్ సిబ్బందికి పే స్కేలు అమలు చేయాలని, ప్రత్యేక గ్రాంట్ కేటాయించి ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. అలాగే పాత కంప్యూటర్ల స్థానంలో ఆధునిక పరికరాలను అందించి ఈ-పంచాయత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ డిజిటల్ పాలనకు వెన్నెముకగా నిలుస్తున్న ఈ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

## ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరగాలి: ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, జూన్ 15 ( సాక్ష్యం బ్యూరో )** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని పరిశీలించారు. ఈ సందర్భంగా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖను ఆశ్రయించినప్పుడు వారి వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిశీలించి, బాధితులకు న్యాయం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందించడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి



**(సాక్ష్యం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా జూన్ 15:** జిల్లాలోని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీతో విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి సమాచార వారధులుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు మాత్రం అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజులు భారీగా పెరిగిపోవడంతో జర్నలిస్టులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో పనిచేస్తున్న విలేకరుల ఆదాయం పరిమితంగా ఉండటంతో విద్యా భారం మరింత పెరుగుతోందన్నారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వారి పిల్లలకు ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక విధానం రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

## చట్టం తెలిస్తేనే గ్రామం బాగుపడుతుంది

● వార్డు సభ్యులు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

● ఎంపిడిఓ కూచన ప్రకాశ్



**రాయపర్తి, జూన్ 15(సాక్ష్యం):** గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, చట్టం తెలిస్తేనే గ్రామం బాగుపడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాశ్అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో వార్డు సభ్యుల మొదటి విడత ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి ఎంపిడిఓ కూచన ప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 32 ప్రకారం ప్రతి వార్డు సభ్యుడికి గ్రామసభలో ప్రశ్నించే హక్కు, లెక్కలు అడిగే అధికారం, అభివృద్ధి పనులను పరిశీలించే బాధ్యత ఉంది. చట్టం తెలియకపోతే అధికారులు, సర్పంచ్ చెప్పిందే వేదం అయిపోతుంది. అందుకే చట్టం గురించి తెలుసుకోవాలి మీ వార్డును బాగు చేసుకోవాలి అని చెప్పారు. వార్డు సభ్యులు ప్రతి ఒక్కరూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 పై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమైనదని, చట్టాలపై తమకు ఉన్న అధికారాలపై పట్టు సాధించినప్పుడే గ్రామాల్లో పారదర్శకమైన పాలన అందించడం సాధ్యమవుతుందని అయనఅన్నారు.


**సమస్యల పట్ల అవగాహన అవసరం**

**బత్తుల నర్సయ్య మాస్టర్ ట్రైనర్**

శిక్షణా కార్యక్రమ ముఖ్య శిక్షకులు బత్తుల నర్సయ్య మాట్లాడుతూ వార్డు సభ్యులు తమ పరిధిలోని ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటిని గ్రామ సభల ద్వారా ఎలా పరిష్కరించుకోవాలో నిధులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో ఈ 5 రోజుల శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఓటీలు పద్మనాభ స్వామి, విజేందర్ లు వార్డు సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా తరగతుల్లో రాయపర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణను ప్రజాప్రతినిధులు అందరూ సద్వినియోగం చేసుకుని తమ గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని అధికారులు కోరారు.

## స్పటిక లింగానికి పూజలు

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్.** యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్దిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు.. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్దిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలశీకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.



## బడి గంట మోగింది బట్టలు బ్యాగుల కిట్టు రాలేదు

● పునఃప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు

● ఆశతో అడుగు పెట్టిన విద్యార్థులకు నిరాశే స్వాగతం

● సాదా సీదాగా ప్రొపెసర్ జయశంకర్ బడి బాట

● పాఠశాలల్లో ఎదురౌతున్న, మరుగుదొడ్ల సమస్యలు

● అధికారుల అలసత్వమా విద్యార్థులకు శాపమా

**రాయపర్తి, జూన్ 15(సాక్ష్యం):** బడికి వెళ్తే అన్ని సమస్యలే, తొలి రోజే సమస్యల పాఠం, బట్టలు లేవు, బ్యాగుల కిట్టులేవు, కొన్ని పాఠశాలల్లో తాగు నీరు లేదు, మరుగుదొడ్లు లేవు . ఇదేనా మన ప్రొపెసర్ జయశంకర్ బడి బాట స్పూర్తి అని అనక తప్పదు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులు పునః ప్రారంభం మయ్యాయి . ఈ నెల 12న ప్రారంభం కావాల్సిన సర్కారు బడులు 15 సోమవారం నూతన విద్య సంత్సరంగా ప్రభుత్వం ప్రకటించింది. బడీడు పిల్లల్ని బడిలో చేర్పించి విద్యార్థుల హాజరు శాతాన్ని 10శాతమైన పెంచాలని ప్రభుత్వ ప్రచారం కాగితాలకే పరిమితం అయింది. రాయపర్తి మండలం లో 12 హైస్కూల్, 3 యుపిఎస్, 29 పిఎస్, ఒక




కేజీబీ, ఒక టీఎస్ డబ్ల్యూఎస్ పాఠశాలలు ఉన్నాయి.మొత్తం 46 పాఠశాలలో 3038 మంది విద్యార్థులు ఉన్నారని, మండలం లో 7 ప్రైవేట్ పాఠశాలు ఉన్నాయి. అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు పాఠశాల ప్రారంభం రోజే బడి పిల్లలకు యూనిఫామ్, బ్యాగుల కిట్టు అందివ్వక పోవడంతో నిరాశే మిగిగిలింది. ఇప్పటికీ వేలాది మంది పేద విద్యార్థులకు ఉచిత యూనిఫాం, స్కూల్ బ్యాగులు, కిట్లు, నోటు పుస్తకాలు అందక పోవడం తో అధికారుల అలసత్వమా లేక విద్యార్థులకి శాపమా అన్నట్లు ఉంది. ప్రజపాలన కార్యక్రమం లో భాగంగా చేపట్టిన బడిబాటతో పిల్లలను బడికి తీసుకొచ్చారు కానీ, చేతిలో బ్యాగు లేకుండా, ఒంటి మీద యూనిఫాం లేకుండా పాత బట్టలతో బడికి పంపించామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ పాఠశాలకు అమావాస్య అడ్డు వచ్చింది**

రాయపర్తి మండలం లోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు అసలే హాజరు కాలేదు కారణం




పాఠశాలకు అమావాస్య అడ్డు వచ్చిందని చెప్పుచున్నారు. మండలం లోని మొరిపిరాల యుపిఎస్ పాఠశాల లో 35మంది విద్యార్థులకు 11మంది విద్యార్థులు హాజరైనారు. మైలారం పాఠశాలల్లో తరగతి భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. మైలారం యూపిఎస్ ప్రభుత్వ పాఠశాల లో 80మంది విద్యార్థులు ఉండగా కేవలం 13 మంది విద్యార్థులు మాత్రమే హాజరైనారు. మరి కొందరైతే నేడు అమావాస్య, రేపు మంగళవారం, ఎల్లుండి బుధవారం పంపిస్తామని తల్లి దండ్రులు అంటున్నారని మైలారం ప్రభుత్వ పాఠశాల ఉ



పాధ్యాయులు అంటున్నారు. వచ్చిన ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు తొలి రోజే నిరాశ ఎదురైంది. ప్రభుత్వం ఘనంగా నిర్వ హించాలని ప్రకటించిన బడి బాట కార్యక్రమం మండల వ్యాప్తంగా చాలాచోట్ల , బెల్టులు, షూ-సాక్సులు, నోట్ బుక్స్ అందుతాయన్న ఆశతో బడులకు వచ్చిన విద్యార్థులకు నిరాశ మిగిలింది. అంతే కాదు రాయపర్తి మండలం లో ఏ ఒక్క పాఠశాలలోనూ పంపిణీ కాలేదు. జిల్లాకు బ్యాగులే చేరకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు.



**ఉన్నవారిని కాపాడుకుంటున్నాం**
**గుండేటి పరమేశ్వర్**
**ఎచ్ఎం మొరిపిరాల**

మా పాఠశాల లో స్థిరంగా చదువు కుంటున్న విద్యార్థులను వేరే పాఠశాలకు వెళ్లకుండా బడి బాట కార్యక్రమంలో కలిసి మాట్లాడి చెప్పాము. కొత్త వారు ఎక్కువ ప్రయివేట్ వైపు చూస్తున్నారు. మా వారు వెళ్లకుండా కాపాడుకున్నాం. ఓ దాత సహకారం తో ప్యూరి వాటర్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు



తాగునీటి సమస్యలు ఏర్పడకుండా చూస్తున్నాం. త్వరలో పాఠశాల కు పెయింట్ వేస్తాం.

**తొలిరోజే సమస్యలతో స్వాగతం**



మండలం లోని కొన్ని పాఠశాల లో తాగు నీరు సమస్యలు మెండుగా ఉండగా, మరికొన్ని పాఠశాల లో మరుగు దొడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. పాఠ్యపుస్తకాలు మండలానికి చేరుకున్నాయి అని





ఎంఈఓ చెపుతున్నప్పటికి ఏ పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేయలేదు. బడి బాట కార్యక్రమానికి విద్యార్థుల హాజరు కూడా ఆశించిన స్థాయిలో లేదు. మెజార్టీ పాఠశాలల్లో 10 శాతం మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్లు సమాచారం. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా , చాలా చోట్ల అలాంటి ఆ ఏర్పాట్లు కనిపించలేదు. రాయపర్తి మండల కేంద్రం లో గల పాఠశాల లో మరుగుదొడ్లు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు తొలి రోజే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అర్ధంతరంగా నిలిచిపోయిన పనులను ప్రభుత్వం పట్టించుకోలేదని హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరానికి స్వాగతం పలకాల్సిన పాఠశాలలు కనీస సౌకర్యాల లేమితో విద్యార్థులను ఆహ్వానించడం పట్ల పలు వురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



**యూనిఫామ్, బ్యాగుల కిట్టు అందలేదు**
**ప్రతి విద్యార్థికి అందజేస్తాం**
**వెన్నంపల్లి పల్లి శ్రీనివాస్**
**ఎంఈఓ రాయపర్తి**

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచితంగా అందించే నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ వచ్చినవి యూనిఫామ్, బ్యాగుల కిట్టు సప్లైలో జిల్లా నుంచి కొంత ఆలస్యం అవుతుందని ఎంఈఓ అన్నారు. స్టిచింగ్ వల్ల లేట్ అవుతుందని, వచ్చిన వెంటనే ప్రతి స్కూల్‌కు పంపిణీ చేస్తాం. అప్పటి వరకు పిల్లలను ఎవరూ ఇంటికి పంపొద్దు. పాత బట్టలతో వచ్చినా క్లాస్‌లోకి అనుమతించాలి. ఇది విద్యాశాఖ ఆదేశం. తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు. ప్రతి విద్యార్థికి యూనిఫామ్, బ్యాగుల కిట్టు అందజేయడం జరుగుతుందని ఎంఈఓ వెన్నం పల్లి శ్రీనివాస్ అన్నారు.




## మల్లు భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదిన సందర్భంగా లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర ప్రగతికి విశేష కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో, ఆనందంగా, దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.

## చెరుకుపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నూతన విద్యాసంవత్సరం ప్రారంభం

● ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**డిండి. సాక్షం న్యూస్ :** మండల పరిదిలోని చెరుకుపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో సోమవారం నూతన విద్యాసంవత్సరం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. మొదటి రోజే విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ హెడ్మాస్టర్ ఇస్లావత్ గోప్య నాయక్, స్థానిక సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, మరియు పంచాయతీ కార్యదర్శి చిరంజీవి విచ్చేశారు. ఈ సందర్భంగా సర్పంంచ్ మీసాల రామచంద్రయ్య మరియు గెజిటెడ్ హెడ్మాస్టర్ గోప్య నాయక్ మాట్లాడుతూ...విద్యార్థులంతా మొదటి రోజు నుంచే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను, నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెడ్మాస్టర్ భూక్య నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన పుస్తకాలను అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వ్యక్తమైంది.

## పారిశుద్ధ్య కార్మికులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్

● సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ జూన్ 15, (సాక్ష్యం)**
గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు కొరకు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య సోమవారం 8 మంది కార్మికులకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చేయించారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారికి 15 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి అవినాష్ రెడ్డి వార్డ్ మెంబర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్లకుంట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'బడి బాట'

**కోదాడ జూన్ 15,( సాక్ష్యం)**
రెడ్లకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు 'బడి బాట' సోమవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు, ఉపసర్పంచ్ మల్లెల ప్రసాదరావు



మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్యా ప్రమాణాలను అందిస్తున్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, తాను వ్యక్తిగతంగా పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్నానని, దాతల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల నరేష్ గారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పెద్ద కందుకూరులో వినూత్నంగా బడి బోనం కార్యక్రమం

**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్**
యాదగిరిగుట్ట మండలం పెద్దకొందుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాధవి గౌడ్ ఆధ్వర్యంలో వినూత్నంగా బడిబోనం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఈ బడి బోనం కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఉచితంగా దుస్తులు, భోజనం అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్య కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు విద్యను బోధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేరిపించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థిని విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ఖర్చు తగ్గించుకోవాలని కోరుతున్నారని దీంతోపాటుగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే కూడా లక్షలాది రూపాయలు తల్లిదండ్రులకు మిగులుతాయని దీని వల్ల కూడా ఎంతో ఆదా



జరుగుతుందని ఆయన అన్నారు. తాను గతంలో పెద్ద కందుకూరులో ఎన్నారైలు దాతల సహకారంతో పాటు తన సొంత ఖర్చులతో పక్కా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో మూడు ర్యాంకు వచ్చిన శశాంకు భీమ గాని తేజస్విని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాలువాలతో సన్మానించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అంతకముందు ఆయన ప్రదర్శనగా గ్రామస్తులతో కలిసి బడి బోనం ఎత్తుకొని ఇల్లులు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రదర్శన నిర్వహించారు. వినూత్నంగా నిర్వహించిన ఈ బడి బోనం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద




ఎత్తున పాల్గొన్నారు. బడి బోనం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న మాజీ సర్పంచ్ భీమ గాని రాములు మాధవి గౌడ్ లను గ్రామస్తులు పలువురు పెద్ద ఎత్తున అభినందించారు. జిల్లాలోని ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శారద , ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, వార్డు మెంబర్లు స్రవంతి , జాగిల్లాపురం వనజ వెంకటేష్ , నాయకులు స్వామి , గుర్రం రామచందర్ , లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జ్ నిర్మాణం కోసం కలెక్టరేట్ ముందు రైతుల ఆందోళన

**కాలువ నిర్మాణం కోసం కట్ చేసిన రోడ్డు వద్ద బ్రిడ్జ్ ఏర్పాటు చేసి పునరుద్ధరించాలని రైతుల డిమాండ్**
**బ్రిడ్జ్ నిర్మాణానికి అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**చిట్యాల జూన్ 15(సాక్ష్యం);**
చిట్యాల మండలం నేరేడు గ్రామం పరిధిలో నేరడ నుండి గాదిరెడ్డిపల్లె వెళ్లే రోడ్డు మార్గంలో ఉదయ సముద్రం కాలువ నిర్మాణం కోసం రహదారిని కట్ చేయడం జరిగింది. అక్కడ బ్రిడ్జ్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి లోను అవుతున్నారు.ఇరు గ్రామాల మధ్య బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ కాసోజు శంకరాచారి ఆధ్వర్యంలో 100 మంది రైతులు సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టారు. వీరంతా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.అనంతరము శంకరాచారి మాట్లాడుతూ,ఉదయ సముద్రం కాలువ నిర్మాణం కోసం నేరడ-గాదిరెడ్డిపల్లె మధ్య గతంలో కట్ చేసిన రోడ్డుకు బ్రిడ్జ్ ఏర్పాటు చేసి రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. దశాబ్దాలుగా బ్రిడ్జి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా



ఆగిపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం, రోగులను ఆసుపత్రులకు తరలించడం,రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకెళ్లడం అత్యంత కష్టంగా మారిందన్నారు.ఈ వినతి పత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్, సమస్యను పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారని,సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయని శంకరాచారి




వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మర్ల రాజ్యలక్ష్మి, ఆవుల సైదమ్మ, మంద యశోద, ఆవుల యాదమ్మ, ఆవుల కవిత, వల్లపు పద్మ, వల్లపు సుజాత, చిరుగోని సాలమ్మ, తీగల కృష్ణారావు, తీగల వెంకటరావు,రామగిరి వసంతరావు, మర్ల ఉమారెడ్డి, ఆవుల నరసింహ, ఆవుల శ్రీను, వల్లపు శ్రీశైలం, చిరుగోని మల్లేష్, కడారి శంకర్, వల్లపు వెంకన్న, మర్ల రామ్‌రెడ్డి, గంజి కృష్ణయ్య, సన్యాసిరావు, మంద వేణుగోపాల్‌రెడ్డి, ప్రిన్స్ రమేష్‌బాబు, మిరియాల మురళీకృష్ణ, గంజి గోవర్ధన్, వీరమల్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

● న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్‌కు సూచించిన సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్య లాల్

**భూపాలపల్లి జిల్లా జూన్ 15 (సాక్ష్యం):**
జూన్ ఇరవై తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ టి. కన్నయ్య లాల్ గారు సూచించారు. న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్ తో సోమవారం వేరు వేరుగా సమావేశాన్ని నిర్వహించారు. కేసుల పరిష్కారంలో రాజీ మార్గాన్ని ప్రోత్సహించాలని వారు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసులోని ఇరువర్గాలవారు స్నేహపూర్వక



వాతావరణంలో తమ కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయం, డబ్బులు వృధా కావని, మనశాంతిని పొందవచ్చని వారు పేర్కొన్నారు, సివిల్ కేసుల్లో రాజి పడ్డవారికి కోర్టు ఫీజు కట్టినచో, తిరిగి ఇవ్వబడుతుందని జడ్జి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి.అఖిల గారు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, న్యాయవాదులు భూక్యా రమేష్ నాయక్, మొయినుద్దీన్, సంధ్య, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ శేఖర్‌కు ఆత్మీయ సన్మానం

**నాగర్ కర్నూల్: జూన్ 15 (సాక్ష్యం)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధన ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ వి. శేఖర్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా గాంధీ ఆసుపత్రికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో సేవలందించిన డాక్టర్ శేఖర్ ఆర్థోపెడిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సాధారణ, క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. గతంలో పరిమితంగా ఉన్న శస్త్రచికిత్సలు ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో నెలకు 60కిపైగా క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించే స్థాయికి చేరుకోవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రతిరోజూ వందలాది మంది రోగులు ఓపీ సేవలు పొందుతున్నారని సహచర వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ వి. శేఖర్, ఇకపై గాంధీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా నుంచి వచ్చే క్లిష్టమైన కేసులకు కూడా సేవలు అందిస్తానని



చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమాపతి, డాక్టర్ వెంకటరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ రోహిత్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుల, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, నర్సింగ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు జానకి దేవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

● డీఈఓ ద్వారా ప్రత్యేక జీవో, సర్క్యులర్ జారీ చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

**మహబూబ్‌నగర్, జూన్ 15 (సాక్ష్యం):**
ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరానికి ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ జి. మురళిమోహన్‌కు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ బండి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య



అందించాలని కోరారు. ఒక విద్యార్థికి పూర్తిగా ఉచిత విద్య, మరో విద్యార్థికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండిటీ నర్సిములు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో అనేక మంది జర్నలిస్టులు తగిన వేతనాలు లేక, కుటుంబ పోషణకే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న విద్యా ఖర్చుల నేపథ్యంలో తమ పిల్లలకు ఉన్నత విద్య అందించడం కష్టసాధ్యంగా మారిందని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది జర్నలిస్టులకు స్థిరమైన ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల కారణంగా జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక జీవో లేదా సర్క్యులర్ జారీ చేసి ఉచిత విద్యా సదుపాయాన్ని అమలు చేయాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యుడు ఉమా మహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్, సంయుక్త కార్యదర్శి ఖాజా మైనొద్దీన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగల్ల నరసింహులు, నాయకులు శ్యామ్యూల్ సుందర్ చారి, ఆర్కే శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్, సుకుమార్, మహిపాల్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి జిల్లా జూన్ 15 (సాక్ష్యం):**
సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 66 దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యలు పరుష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తులు అన్ని శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి,ఆర్డిఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామలక్ష్మి పురం ప్రాథమిక పాఠశాల బడి పున ప్రారంభం

● సర్పంచ్ గంగిరెడ్డి తులిశమ్మ కన్నారెడ్డి







**కోదాడ జూన్ 15,( సాక్ష్యం)**
కోదాడ మండలం పరిధిలోని రామలక్ష్మి పురం ప్రాథమిక పాఠశాల బడి పున ప్రారంభించారు. సోమవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి తులిశమ్మ కన్నారెడ్డి మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వ స్కూల్లో నాణ్యమైన విద్య భోజనము పుస్తకాలు స్కూల్ డ్రెస్ తదితర మెటీరియల్స్ అందిస్తున్నారు కావున విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఉచిత విద్య భోజనం వసతి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతిరాణి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు కార్యదర్శి ఉపేందర్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుఅన్నెం పాపిరెడ్డి దేవాలయం వైస్ చైర్మన్ నరసింహారెడ్డి సర్పంచ్ సీతారాములు ఉపాధ్యాయురాలు సుజాత అంగన్వాడి టీచరు స్వరాజ్యం ఆయా పార్వతమ్మ గ్రామ పెద్దలు రామయ్య వెంకట్ రాములు స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

● రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని తెలంగాణ గౌడ సంఘం డిమాండ్

**భూపాలపల్లి, జూన్ 15 (సాక్ష్యం):**
భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో తీవ్ర విషాదం నెలకొంది. వృత్తినే జీవనాధారంగా నమ్ముకున్న గండి సదయ్య గౌడ్ (55) అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో



గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గౌడన్నల జీవితాలు గాల్లోనే ఆరి పోతున్నాయని, ప్రమాదాల వల్ల వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలంగాణ గౌడ సంఘము జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి గౌడ కుటుంబానికి 'కాటమయ్య రక్షక కవచం' కిట్లను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తదుకా సుధాకర్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు మరియు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# బ్రెజిల్ రికార్డును బద్దలుకొట్టిన జర్మనీ

2026 ఫిఫా వరల్డ్‌కప్‌లో మరో రికార్డ్ నమోదైంది. టోర్నీలో అత్యుత్తమ జట్లలో ఒకటైన జర్మనీ, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన బ్రెజిల్ రికార్డ్‌ను బద్దలు కొట్టింది. తాజాగా కురసావ్‌పై జరిగిన మ్యాచ్‌లోనే జర్మనీ ఆ అద్భుతమైన ఘనత సాధించింది. దీంతో ఫిఫాలో ప్రస్తుతం ఆ జట్టు అగ్రస్థానంలో కొనసాగుతోంది. టెక్సాస్ వేదికగా తాజాగా పసికూన కురసావ్‌తో జర్మనీ తలపడింది. ఈ మ్యాచ్‌లో ఆ జట్టుపై జర్మనీ 7- 1 భారీ తేడాతో విజయం సాధించి ఫిఫా 2026లో శుభారంభం చేసింది. అయితే ఈ మ్యాచ్‌లో ఒకటి కాదు రెండు కాద్దు జర్మనీ ఏకంగా ఏడు గోల్స్ చేయడం విశేషం. ఈ క్రమంలోనే ఫిఫా వరల్డ్‌కప్ చరిత్రలో అత్యధిక గోల్స్ చేసిన జట్టుగా జర్మనీ రికార్డు కొట్టింది. ఇదివరకు ఈ రికార్డు బ్రెజిల్ పేరిట ఉంది. ఆ జట్టు ఇప్పటిదాకా 238 గోల్స్ చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు జర్మనీ ఖాతాలో 232 గోల్స్ ఉండేవి. అయితే కురసావ్‌పై ఆధిపత్యం ప్రదర్శించిన జర్మనీ రికార్డు స్థాయిలో ఏడుసార్లు బంతిని గోల్‌లోకి పంపింది. దీంతో 239 గోల్స్‌లో ఫిఫా హిస్టరీలో అత్యధిక గోల్స్ చేసిన జట్టుగా కొనసాగుతోంది. ఫిఫా వరల్డ్‌కప్ చరిత్రలో బ్రెజిల్, జర్మనీ దేనికి అదే సాటి! ఈ టోర్నీలో ఇవి అత్యుత్తమ జట్లు. బ్రెజిల్ రికార్డు స్థాయిలో ఇప్పటిదాకా ఐదుసార్లు ఛాంపియన్ (1958, 1962, 1970, 1994, 2002)గా నిలిచింది. మరోవైపు జర్మనీ సైతం అంతే బలమైన జట్టు. ఆ టీమ్ ఇప్పటిదా నాలుగుసార్లు (1954, 1974, 1990, 2014) టైటిల్ దక్కించుకుంది. ప్రస్తుతం బ్రెజిల్- జర్మనీ మధ్య గోల్స్ తేడా కేవలం ఒకే ఒక్కటి. పైగా ఈ టోర్నీలో బ్రెజిల్ ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. దీంతో రాబోయే మ్యాచ్‌ల్లో ఎన్ని గోల్స్ చేస్తుంది? మళ్లీ తమ పాప్ పొజిషన్‌ను తిరిగి దక్కించుకుంటుందా? అనేది ఆసక్తికరం. మరోవైపు, జర్మనీ కూడా ఇంకా రెండు గేమ్‌లు ఆడనుంది. ఇప్పటికే టాప్ ప్లేస్ దక్కింది. ఆ పొజిషన్‌ను నిలబెట్టుకోవాలని జర్మనీ కూడా నిలడగా రాణిస్తుందనడంలో సందేహం లేదు. కాగా, ఈ మ్యాచ్‌లో కురసావోపై జర్మనీ 7-1




తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఏడు లేదా అంతకంటే ఎక్కువ గోల్స్‌ను నాలుగుసార్లు నమోదు చేసి ఏకైక దేశంగా జర్మనీ నిలిచింది. చివరిసారిగా ఆ జట్టు 2014 ఎడిషన్‌లో బ్రెజిల్‌పై ఈ ఘనత సాధించింది. ఇక ఖతార్ 2022లో గ్రూప్ దశను దాటడంలో జర్మనీ విఫలమైంది. ఈసారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌లోనే అత్యంత పిన్న వయస్కుడైన కోచ్ జూలియన్ నాగెల్స్‌మాన్ నేతృత్వంలో ఈ జట్టు మరింత ప్రమాదకరంగా కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి! జర్మనీ చివరిసారిగా 2014లో ప్రపంచ కప్ గెలిచింది.



# భారత్-ఏపై శ్రీలంక-ఏ జట్టు విజయం

## సూపర్ ఓవర్‌లో శ్రీలంక ఏ జట్టు గెలుపు

భారత్-ఎతో జరిగిన సూపర్ ఓవర్‌లో శ్రీలంక-ఎ విజయం సాదించింది. ఇరు జట్ల మధ్య వన్డే మ్యాచ్ ఫలితం టై కావడంతో సూపర్ ఓవర్ పెట్టారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 16/0 పరుగులు చేసింది. సహన్ అరాచ్చిగే 6, అవిష్క ఫెర్నాండో 9 రన్స్ చేశారు. అనంతరం ఛేదనకు దిగిన భారత్ 10/0 పరుగులు మాత్రమే చేసింది. సూర్యాంశ్ 3, వైభవ్ సూర్యవంశీ 7 రన్స్ చేశారు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ సిక్స్ హిట్టింగ్ సామర్థ్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ఐపీఎల్‌లో తన భారీ సిక్సర్లతో వరల్డ్ క్లాస్ బౌలర్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా, ప్యాట్ కమిన్స్, కగిసో రబడా, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్ వుడ్, భువనేశ్వర్ కుమార్, మహమ్మద్ సిరాజ్‌లకు చుక్కలు చూపించాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో మొత్తం 72 సిక్స్‌లు బాది క్రిస్ గేల్ పేరిట ఉన్న 14 ఏళ్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. అలాంటి వైభవ్ సూర్యవంశీ తాజాగా ఒక్క సిక్స్ కొట్టలేక ఇబ్బంది పడ్డాడు. భారత్-ఏ ఓటమికి కారణమయ్యాడు. భారత్-ఏ జట్టులోనే డేంజరస్ హిట్టర్‌గా గుర్తింపు పొందిన వైభవ్ ఆపేరును నిలబెట్టుకోలేకపోయాడు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంక-ఏతో సోమవారం జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో స్కోర్లు టై కావడంతో అంపైర్లు సూపర్ ఓవర్ ద్వారా ఫలితాన్ని తేల్చారు. అర్షద్ ఖాన్ వేసిన సూపర్ ఓవర్‌లో శ్రీలంక 16 పరుగులు చేసింది. అవిష్కా ఫెర్నాండో సిక్సర్ బాది భారీ స్కోర్ అందించాడు. నాలుగు బంతులు కట్టడిగా వేసిన అర్షద్ ఖాన్.. ఐదో బంతికి సిక్సర్ ఇచ్చుకున్నాడు. అనంతరం భారత్-ఏ సూపర్ ఓవర్‌లో 10 పరుగులే చేసి ఓటమిపాలైంది. వరుసగా మూడు బంతులాడిన సూర్యాన్ష్ షెడ్గే మూడు పరుగులే చేశాడు. ఒక్క బౌండరీ కొట్టలేకపోయాడు. చివరి మూడు బంతుల్లో వైభవ్ కూడా ఒక్క సిక్సర్ కూడా బాదలేకపోయాడు. ఒకే ఒక బౌండరీ బాదాడు. యార్కర్లతో వైభవ్‌ను శ్రీలంక బౌలర్లు కట్టడి చేశారు. వరుసగా మూడు బంతుల్లో రెండు సిక్సర్లు, బౌండరీ కొట్టాల్సి రావడంతోనే వైభవ్ ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. సూపర్ ఓవర్‌లో స్ట్రైక్ వైభవ్ తీసుకోవాల్సిందని, తొలి మూడు బంతుల్లో ఒక్క సిక్సర్ వచ్చినా.. ఛేజింగ్ సులువయ్యేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఎలాంటి బంతినైనా బౌండరీకి తరలించే వైభవ్.. ఏమైందో ఏమో తెలియదు కానీ శ్రీలంకలో తడబడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. కీలక సమయంలో వైభవ్ బ్యాట్ నుంచి ఒక్క సిక్సర్ రాకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఏ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. సూర్యన్ష్ షెడ్గే(66 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 72), విప్రజ్ నిగమ్(49 బంతుల్లో 6 ఫోర్లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. వైభవ్ సూర్యవంశీ(21), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(11), రుతురాజ్ గైక్వాడ్(37), తిలక్ వర్మ(23), ఆయుష్ బదోని(15), నిషాంత్ సింధు(6) దారుణంగా విఫలమయ్యారు. శ్రీలంక ఏ బౌలర్లలో మహమ్మద్ షిరాజ్(3/33), విజయ్‌కాంత్(3/26) మూడేసి వికెట్లు తీయగా.. సహన్, వనుజ సహన్, మతులన్ తలో వికెట్ తీసారు. అనంతరం శ్రీలంక-ఏ కూడా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 265 పరుగులే చేసింది. సదీర సమరవిక్రమా(113 బంతుల్లో 7 ఫోర్లతో 93) తృటిలో శతకం చేజార్చుకోగా.. నిరోషన్ డిక్‌వెల్లా(37), వానుజ సాహన్(25) పర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో ఆయుష్ బదోని 2 వికెట్లు తీయగా.. అర్షద్ ఖాన్, నిషాంత్ సింధు, విప్రజ్ నిగమ్, అనుకూల్ రాయ్, సూర్యాన్ష్ షెడ్గే తలో వికెట్ తీసారు.

# ఒకే రోజున భారత జట్లు మూడు కీలక మ్యాచ్‌లు!

క్రికెట్ అభిమానులకు జూన్ 17 ప్రత్యేకమైన రోజుగా మారనుంది. ఒకే రోజున భారత సీనియర్ జట్టు, ఇండియా-ఎ జట్టు, భారత మహిళల జట్టు కీలక మ్యాచ్‌లు ఆడనున్నాయి. తిలక్ వర్మ నేతృత్వంలోని ఇండియా-ఎ జట్టు,



శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని సీనియర్ జట్టు, మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు వరుసగా బరిలోకి దిగనున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు క్రికెట్ అభిమానులకు పండుగ వాతావరణం నెలకొననుంది. భారత క్రికెట్ అభిమానులకు జూన్ 17 ప్రత్యేకమైన రోజుగా నిలవబోతోంది. సాధారణంగా ఒకే రోజున ఒక భారత జట్టు మ్యాచ్ ఆడటం చూస్తుంటాం. కానీ ఈసారి సీనియర్ పురుషుల జట్టు, ఇండియా-ఎ జట్టు, మహిళల జట్టు వరుసగా బరిలోకి దిగనున్నాయి. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు 12 గంటలకు పైగా భారత క్రికెట్ అభిమానులు టీవీలు, మొబైల్ స్క్రీన్‌లకు అతుక్కుపోయే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రత్యేక రోజున మూడు వేర్వేరు స్థాయిల్లో భారత జట్లు కీలక పోరాటాలకు సిద్ధమవుతున్నాయి. యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించే ఇండియా-ఎ జట్టు మ్యాచ్‌తో రోజు ప్రారంభమవుతుంది. అనంతరం సీనియర్ జట్టు వన్డే సిరీస్‌లో కీలక మ్యాచ్ ఆడనుండగా, రాత్రికి మహిళల జట్టు టీ20 ప్రపంచకప్ పోరులో పాల్గొంటుంది. ఉదయం 10 గంటలకు ఇండియా-ఎ జట్టు అఫ్గానిస్థాన్-ఎతో తలపడనుంది. ప్రస్తుతం జరుగుతున్న త్రైపాక్షిక టోర్నీలో ఈ మ్యాచ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్న తిలక్ వర్మకు ఇది మరో పరీక్షగా మారనుంది. ఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన అవసరం కావొచ్చని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

యువ ప్రతిభను అంచనా వేయాలనుకునే అభిమానుల దృష్టి ఈ మ్యాచ్‌పై ఉండనుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటలకు భారత సీనియర్ జట్టు అఫ్గానిస్థాన్‌తో వన్డే మ్యాచ్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని జట్టు ఇప్పటికే సిరీస్‌లో ఆధిక్యం సాధించిన నేపథ్యంలో ఈ మ్యాచ్ విజయం ద్వారా సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇటీవల యువ ఆటగాళ్లు, కొత్త కాంబినేషన్లతో ప్రయోగాలు చేస్తున్న భారత జట్టు మరోసారి తన బలాన్ని చాటుకునేందుకు సిద్ధమవుతోంది.

ఇక రాత్రి 7 గంటలకు మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు బరిలోకి దిగనుంది. నెదర్లాండ్స్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో విజయం సాధించి టోర్నీలో తమ జోరును కొనసాగించాలని భారత మహిళలు భావిస్తున్నారు. గత మ్యాచ్‌లో సాధించిన విజయంతో ఉత్సాహంగా ఉన్న జట్టు, తదుపరి కీలక పోరాటాలకు ముందు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని చూస్తోంది. ఒకే రోజున మూడు భారత జట్లు వేర్వేరు టోర్నీల్లో, వేర్వేరు ఫార్మాట్లలో ఆడటం చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే జూన్ 17ను భారత క్రికెట్ అభిమానులు ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు. యువ ఆటగాళ్ల ప్రతిభ, సీనియర్ జట్టు ప్రదర్శన, మహిళల జట్టు విజయయాత్ర.. ఇలా మూడు రకాల క్రికెట్ అనుభవాలను ఒకే రోజులో ఆస్వాదించే అవకాశం అభిమానులకు లభించనుంది.

## శ్రీలంక ఆటగాళ్లతో వైభవ్ సూర్యవంశీ కొట్లాట!

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ సహనం కోల్పోయాడు. శ్రీలంక ఏ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా దంబుల్లా వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. సూపర్ ఓవర్‌కు దారి తీసిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌తో పాటు సూపర్ ఓవర్‌లోనూ వైభవ్ సూర్యవంశీ విఫలమయ్యాడు. సూపర్ ఓవర్ ముగిసిన అనంతరం శ్రీలంక ప్లేయర్లపైకి వైభవ్ సూర్యవంశీ కోపంగా దూసుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. శ్రీలంక టీమ్‌లోని ఓ ఫీల్డర్.. వైభవ్ సూర్యవంశీని ఏదో అనడంతో అతను తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. శ్రీలంక వికెట్ కీపర్ డిక్‌వెల్లా వారిని శాంతింపజేశారు. ఆ తర్వాతా వైభవ్ లంక ఆటగాళ్లను కోపంగా చూస్తూ.. ఏదో అంటూ పెవిలియన్‌కు వెళ్లారు. అయితే కాసేపటికి ఇరు జట్లు షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకున్నాయి. అర్షద్ ఖాన్ వేసిన సూపర్ ఓవర్‌లో శ్రీలంక 16 పరుగులు చేసింది. అవిష్కా ఫెర్నాండో సిక్సర్ బాది భారీ స్కోర్ అందించాడు. నాలుగు బంతులు కట్టడిగా వేసిన అర్షద్ ఖాన్.. ఐదో బంతికి సిక్సర్ ఇచ్చుకున్నాడు.




అనంతరం భారత్-ఏ సూపర్ ఓవర్‌లో 10 పరుగులే చేసి ఓటమిపాలైంది. వరుసగా మూడు బంతులాడిన సూర్యాన్ష్ షెడ్గే మూడు పరుగులే చేశాడు. ఒక్క బౌండరీ కొట్టలేకపోయాడు. చివరి మూడు బంతుల్లో వైభవ్ కూడా ఒక్క సిక్సర్ కూడా బాదలేకపోయాడు. ఒకే ఒక బౌండరీ బాదాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఏ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. సూర్యన్ష్ షెడ్గే(66 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 72), విప్రజ్ నిగమ్(49 బంతుల్లో 6 ఫోర్లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. వైభవ్ సూర్యవంశీ(21), ప్రభ్‌సిమ్రాన్ సింగ్(11), రుతురాజ్ గైక్వాడ్(37), తిలక్ వర్మ(23), ఆయుష్ బదోని(15), నిషాంత్ సింధు(6) దారుణంగా విఫలమయ్యారు. శ్రీలంక ఏ బౌలర్లలో మహమ్మద్ షిరాజ్(3/33), విజయ్‌కాంత్(3/26) మూడేసి వికెట్లు తీయగా.. సహన్, వనుజ సహన్, మతులన్ తలో వికెట్ తీసారు. అనంతరం శ్రీలంక-ఏ కూడా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 265 పరుగులే చేసింది. సదీర సమరవిక్రమా(113 బంతుల్లో 7 ఫోర్లతో 93) తృటిలో శతకం చేజార్చుకోగా.. నిరోషన్ డిక్‌వెల్లా(37), వానుజ సాహన్(25) పర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో ఆయుష్ బదోని 2 వికెట్లు తీయగా.. అర్షద్ ఖాన్, నిషాంత్ సింధు, విప్రజ్ నిగమ్, అనుకూల్ రాయ్, సూర్యాన్ష్ షెడ్గే తలో వికెట్ తీసారు.



## ఏబీ డివిలియర్స్ రికార్డ్‌ను బద్దలకొట్టిన చాహల్

టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ బంతితోనే కాకుండా బ్యాట్‌తో కూడా అద్భుతాలు చేయగలనని నిరూపించాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ విసిరిన వినూత్న బ్యాటింగ్ ఛాలెంజ్‌ను స్వీకరించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. సాధారణంగా తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థులను కట్టడి చేసే చహల్.. ఈసారి బ్యాట్‌తో బంతిని బౌండరీ బయటకు పంపించాడు. కేవలం 50 బంతుల్లోనే 100 పరుగులు చేయాలని, బౌలింగ్ గంటకు 81 కిలోమీటర్ల వేగంతో మొదలై.. ప్రతీ బంతికి ఒక మైలు చొప్పున పెరుగుతుందని పీటర్సన్ సవాల్ విసిరాడు. అంతేకాకుంబా బౌండరీ దూరాన్ని 40 మీటర్లకు తగ్గించాడు. ఈ వినూత్న నిబంధనలతో సాగిన ఈ పోరు ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించింది.తొలి బంతికే సిక్సర్ బాదిన చాహల్.. రెండో బంతిని కూడా సిక్సర్ తరలించాడు. అయితే మూడో బంతికి క్యాచ్ ఇవ్వగా ఫీల్డర్ వదిలేసాడు. ఈ అవకాశంతో చాహల్ చెలరేగాడు. అతని షాట్లకు పీటర్సన్ అవాక్కయ్యాడు. 8వ బంతికి చాహల్ ఔటైనప్పటికీ.. రూల్స్ ప్రకారం ఔటైనప్పుడు తిరిగి బ్యాటింగ్ చేసేందుకు అతని స్కోర్ నుంచి ఐదు పరుగులు తగ్గించారు. దాంతో చాహల్ స్కోర్ 26 పరుగులకు పడిపోయింది. 10 బంతులు ముగిసే సరికి చాహల్ 33 పరుగులు చేశాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడిన చాహల్ 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ హాఫ్ సెంచరీని చాహల్ తనదైన శైలిలో సెలెబ్రేట్ చేసుకున్నాడు. పీటర్సన్ సైతం అతన్ని కౌగిలించుకొని అభినందించాడు. ఆ తర్వాత 16వ బంతికి మరో సిక్సర్ కొట్టే ప్రయత్నంలో చహల్ అవుటయ్యారు. దీనితో మరొక ఐదు పరుగులు కోల్పోవాల్సి వచ్చింది. 20వ బంతి ముగిసే సమయానికి చహల్ స్కోరు 56 పరుగుల వద్ద ఉంది. ఆ తర్వాత వరుస సిక్సర్లతో విరుచుకుపడి కేవలం 25 బంతుల్లోనే 90 పరుగుల మార్కును అందుకున్నాడు. చివరకు 29వ బంతిని ఆకాశమే హద్దుగా సిక్సర్ బాదిన చహల్ శతకం పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న పాత రికార్డును చహల్ అధిగమించాడు. ఈ సవాలును పూర్తి చేయడానికి చహల్ ఏకంగా 17 సిక్సర్లు కొట్టాడు. ఇంకా 21 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టించాడు. ఈ సరదా సవాల్‌ను చాహల్ గెలిచినప్పటికీ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో అతను తీవ్రంగా నిరాశపర్చాడు. 12 ఇన్నింగ్స్‌లో కేవలం 12 వికెట్లు మాత్రమే తీసాడు. పంజాబ్ కింగ్స్ తరఫున రెండు సీజన్లు ఆడిన చాహల్ మొత్తం 28 వికెట్లు తీసాడు. ఈ సీజన్‌లో అతని వైఫల్యం పంజాబ్ ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీసింది.భారత జట్టు తరఫున చాహల్ 2023లో చివరి మ్యాచ్ ఆడాడు. యువ స్పిన్నర్లు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేస్తుండటంతో చాహల్‌కు అవకాశం లేకుండా పోయింది. భారత జట్టుకు దూరమైన చాహల్.. కౌంటీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్ ఆడటం ద్వారా తన బౌలింగ్‌ను మెరుగుపర్చుకోవచ్చనే యోచనలో చాహల్ ఉన్నాడు.

# అమ్మ ఫోన్ వస్తే ఎత్తాల్సిందే.. : తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి



అఫ్ఘానిస్థాన్‌తో తొలి వన్డే ముగిసిన అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి రిపోర్టర్ల ప్రశ్నలకు సమాధానమిస్తుండగా.. అతడి తల్లి నుంచి ఫోన్ వచ్చింది. దాంతో ప్రెస్ మీట్‌ను కాసేపు ఆపిన నితీశ్.. 'అమ్మా.. 5 నిమిషాల్లో మళ్లీ చేస్తాను' అని తెలుగులో మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ధర్మశాల వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో భారత్ ఘన విజయం సాధించి.. సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా యంగ్ ఆల్ రౌండర్, తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి పాల్గొన్నాడు. నితీశ్ విలేకరులతో మాట్లాడుతుండగా.. అతడి తల్లి ఫోన్ చేసింది. దీంతో ప్రెస్ మీట్ ఆపేసిన అతడు.. తల్లితో ఫోన్ మాట్లాడాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మీడియా సమావేశంలో రిపోర్టర్ల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న సమయంలో నితీశ్ కుమార్ రెడ్డి ఫోన్ మోగింది. అమ్మ నుంచి కాల్ వచ్చిందని గుర్తించిన అతడు.. ప్రెస్ మీట్‌ను కాసేపు ఆపి ఫోన్ లిఫ్ట్ చేశాడు. ఈ విషయాన్ని విలేకరులకు చెప్పాడు. 'అమ్మా.. 5 నిమిషాల్లో మళ్లీ చేస్తాను' అని తెలుగులో మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. అనంతరం మీడియా ప్రతినిధులకు చిరునవ్వుతో సారీ చెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. నితీశ్ కుమార్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. . 'మన తెలుగును ప్రపంచ వేదికపై హైలైట్ చేస్తున్నాడు', 'నితీశ్‌కు అమ్మ అంటే ఎంత ప్రేమో..' , 'అమ్మ నుంచి కాల్ వస్తే ఎత్తక తప్పదు మరీ' అని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరిగిన తొలి వన్డేను వర్షం కారణంగా.. 25 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ జట్టు 194 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్రంలోనే గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబె తలో 3 వికెట్లతో సత్తాచాటారు. నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం టీమిండియా 22.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(84), కేఎల్ రాహుల్(39) రాణించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# ప్రైమ్ వీడియో "ఇసకపట్నం" చిత్ర ట్రైలర్ విడుదల

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో తన తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్ 'ఇసకపట్నం' ట్రైలర్ను హైదరాబాద్ లో ఘనంగా విడుదల చేసింది. గ్యారీ బీహెచ్ దర్శకత్వం వహించిన ఈ ఏడు ఎపిసోడ్ల క్రైమ్ థ్రిల్లర్ను ప్రశాంత్ రఘుతి



రచించగా, తాజుద్దీన్ సయ్యద్ మాటలు అందించారు. తమడా మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాహుల్ తమడా, సైదీప్ రెడ్డి బొర్రా నిర్మించిన ఈ సిరీస్లో ఐశ్వర్య రాజేష్, సముద్రఖని ప్రధాన పాత్రలు పోషించారు. వీరితో పాటు సునీల్, నరేష్ అగస్త్య, మెరిన్ ఫిలిప్, సుధాకర్ కోమకుల, రాజీవ్ కనకాల, మైమ్ గోపీ, రోహిణి, బెనర్జీ, జ్వాల కోటి, రవి వర్మ, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జూలై 2 నుంచి ప్రైమ్ వీడియో లో తెలుగు భాషతో పాటు తమిళం, హిందీ డబ్బింగ్ వెర్షన్లు, 15 భాషల సబ్టైటిల్స్తో ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా ప్రాంతాలలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. నేడు విడుదలైన ట్రైలర్ ఒక కల్పిత పోర్ట్ టౌన్ నేపథ్యంలో సాగే ఉత్కంఠభరిత కథను ఆవిష్కరించింది. నేరాలు, రాజకీయాలు, అధికార పోరాటాలు, వ్యక్తిగత విధేయతలు ఒకదానితో ఒకటి ఢీకొనే ఈ కథలో ఆశ, దురాశ, ప్రతీకారం ప్రధాన అంశాలు నిలుస్తాయి. అధికారం కోసం మనుషులు ఎంత దూరమైనా వెళ్లగలరు విషయాన్ని ఈ సిరీస్ బలంగా చూపించనుంది. యాక్షన్, ఎమోషన్, సస్పెన్స్, ఊహించని మలుపులతో నిండిన కథ ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠ ఉంచుతుందని ట్రైలర్ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు గ్యారీ బీహెచ్ మాట్లాడుతూ ... "ఇసాకపట్నం ఒక కల్పిత ప్రపంచంలో సాగే కథ అయినప్పటికీ, ఇందులో పాత్రలు, వారి భావోద్వేగాలు చాలా నిజాయితీ గా ఉంటాయి. ఆశ, ప్రేమ, కోల్పోవడం, ప్రతీకారం వంటి అంశాలు ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతాయి. ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠ లో ఉండే ఎన్నో ట్విస్టులు ఇందులో ఉన్నాయి" అని దర్శకుడు గ్యారీ బీహెచ్ తెలిపారు. ' సముద్రఖని మాట్లాడుతూ ... "ఈ కథలోని బలమైన భావోద్వేగాలు, నా పాత్రలో ఉన్న వైవిధ్యాలు నన్ను ఆకట్టుకున్నాయి. ఆశ, ప్రతీకారం, అధికారం కోసం మనుషులు ఎంత దూరమైనా వెళ్తారనే విషయాన్ని ఈ కథ బలంగా చెబుతుంది. నా కెరీర్లో ఇప్పటివరకు చేయని భిన్నమైన పాత్ర ఇది" అన్నారు. ' ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ ... "పవర్, సంఘర్షణ తో నిండిన ప్రపంచంలో తనదైన నిర్ణయాలతో ముందుకు సాగే మహిళా భారతి కనిపిస్తుంది.

ఆమె ధైర్యం, బలహీనత, ఆత్మవిశ్వాసం కలగలిపిన పాత్ర. ఈ పాత్రను పోషించడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభవం" అని చెప్పారు. సునీల్ మాట్లాడుతూ ... "ఇసకపట్నం ప్రపంచం చాలా వాస్తవంగా ఉంటుంది. ప్రతి పాత్రకు వారి సొంత లక్ష్యాలు, సంఘర్షణలు ఉంటాయి. నేను ఇప్పటివరకు చేయని కొత్త తరహా పాత్రలో కనిపించబోతున్నాను" అన్నారు. ' నరేష్ అగస్త్య మాట్లాడుతూ ... "ప్రతి ఎపిసోడ్తో కథ కొత్త మలుపులు తిరుగుతుంది. పాత్రల భావోద్వేగాలు, వారి నిర్ణయాలు కథను మరింత ఆసక్తికరంగా మారుస్తాయి. ప్రేక్షకులు ఊహించని ఎన్నో సర్ప్రైజ్లు ఇందులో ఉంటాయి" అని తెలిపారు. ' మెరిన్ ఫిలిప్ మాట్లాడుతూ ... "నిశ్శబ్దంగా కనిపించే ఒక మహిళ తన జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు ఎదుర్కొని ఎలా బలంగా మారుతుందో ఈ పాత్రలో చూపించాం. ఆ ప్రయాణాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతృప్తినిచ్చింది" అని చెప్పారు. అధికారం కోసం జరిగిన పోరాటాలు, కుటుంబ ద్రోహాలు, రాజకీయ ఎత్తుగడలు, ప్రతీకారాలతో నిండిన 'ఇసకపట్నం' జూలై 2 నుంచి ప్రైమ్ వీడియో లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# ప్రేమలో పూర్తిగా మునిగిన కుర్రాడి కథే "దీవాన"

## మూవీలో ఒక కొత్త పాయింట్ తో వచ్చే ఇంటర్వెల్ షాకింగ్ గా ఉంటుంది – హీరో హర్షిత్ రెడ్డి

శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్నేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తన కెరీర్ విశేషాలతో పాటు మూవీ హైలైట్స్ తెలిపారు హీరో హర్షిత్ రెడ్డి. – మా నాన్న స్వస్థలం మిర్యాలగూడ. నేను పుట్టి పెరిగింది, చదువుకున్నది అంతా హైదరాబాద్ లోనే. సిటీ కల్చర్, ఇక్కడి లైఫ్ స్టైల్ తెలుసు. ఫస్ట్ యూట్యూబ్, ఇన్ స్టాలో వీడియోస్ చేస్తుండేవాడిని. ఆ వీడియోస్ చూసి వైజయంతీ సంస్థ నిర్మించిన మెయిల్ సినిమాకు సెలెక్ట్ చేశారు. అది కోవిడ్ టైమ్, ఆన్ లైన్ లోనే ఆడిషన్ తీసుకున్నారు. మహబూబాబాద్ లో ఒక బాయ్స్ హాస్టల్ తీసుకుని, అందులోనే స్టే చేస్తూ దాదాపు రెండు నెలల్లో సింగిల్ షెడ్యూల్ లో మెయిల్ మూవీ షూటింగ్ కంప్లీట్ చేశాం. ఆ సినిమాలో బీకామ్ కంప్యూటర్స్ అంటూ నేను చెప్పే డైలాగ్ ఒకటి ఉంది. ఆ డైలాగ్ నచ్చి రాజ్ అండ్ డీకే శుభం సినిమాకు నన్ను ఎంపిక చేశారు. ఇదంతా ఒక డెస్టినీలా జరిగిపోయింది. కల్కి సినిమాలో ఆడిషన్ లేకుండానే నన్ను డైరెక్టర్ నాగ్ అశ్విన్ గారు సెలెక్ట్ చేశారు. నేను ఒకరోజు అడిగితే, చూడగానే పాపం అనిపించే మొహం కావాలి. నిన్ను చూస్తే అలా అనిపించి ఆడిషన్ లేకుండా తీసుకున్నాం అని చెప్పారు. నేను బీటెక్ థర్డ్ ఇయర్ లో ఉండగా ఈ అవకాశాలు ఒక్కొక్కటిగా రావడం మొదలైంది. రెండు వెబ్ సిరీస్ ల్లో కూడా నటించాను. – శుభం సినిమా కంటే ముందే "దీవాన" ఆఫర్ వచ్చింది. ఆహాలో నేను మెయిల్, తరగతి గది..ఇలాంటి మూవీస్ చేశాను. అలా నాకు వాసు గారు, శ్రీదేవి గారు పరిచయం. ఈ మూవీ స్క్రిప్ట్ విన్నప్పుడు వాళ్ల దగ్గరకు తీసుకెళ్లి డైరెక్టర్ ను పరిచయం చేశాను. స్క్రిప్ట్ నచ్చి వాళ్లు ప్రొడ్యూస్ చేయడానికి ముందుకొచ్చారు. వీలైనంత బెటర్ మెంట్స్ చేయాలనే కొంచెం టీమ్ తీసుకుని చేశాం. మేము సినిమా కంప్లీట్ చేస్తున్న దశలో అరవింద్ గారు మా టీమ్ కు సపోర్ట్ చేయడానికి ముందుకొచ్చారు. సినిమా మొత్తం కంప్లీట్ అయ్యాక చూసి గీతా డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేస్తామని చెప్పారు. "దీవాన" సినిమాకు ప్రతి షెడ్యూల్ కు అన్నీ రీచెక్ చేసుకుంటూ డైలాగ్స్ బాగుండేలా చూసుకుంటూ షూటింగ్ చేస్తూ వచ్చాం. పక్కాగా వర్క్ షాప్స్ చేశాం. మూడు రోజులు షూటింగ్ చేస్తే, పది రోజులు వర్క్ షాప్స్ చేశాం. అంత ఇంటెన్స్ గా మమ్మల్ని డైరెక్టర్ ప్రిపేర్ చేశాడు. దాంతో కొంత డిలే అయ్యింది. మా మూవీకి టైమ్ తీసుకున్నాం గానీ ఎప్పుడూ రీ షూట్స్ చేయలేదు. ఎంత బాగా డిస్కస్ చేసి పర్ ఫార్మ్ చేస్తే ఈ క్యారెక్టర్ అంత బాగా వస్తుంది. అందుకే సెట్ లో ఇంప్రువైజేషన్స్ చేశాం. సినిమా అంతా రియల్ లొకేషన్స్ లో చేశాం. సీన్స్ లో కనిపించే క్రౌడ్ అంతా షూటింగ్ చూడటానికి వచ్చిన రియల్ జనమే. – "దీవాన" సినిమాలో నా క్యారెక్టర్ పేరు మున్నా. ఆ క్యారెక్టర్ లో ఓల్డ్ సిటీ అబ్బాయి అనే వైబ్ కనిపించాలి. మా ఆడిషన్ కు చాలా మంది పక్కా హైదరాబాదీ కుర్రాళ్లు వస్తుండేవాళ్లు. వాళ్లను అబ్జర్వ్ చేశా. నేను మలక్ పేట, కొత్త పేటలో తిరిగిన కుర్రాడినే. మా డైరెక్టర్ సికింద్రాబాద్ వాసి కావడం కూడా కలిసొచ్చింది. నేను ఇప్పటిదాకా చేసిన క్యారెక్టర్స్ అన్నీ సాఫ్ట్ రోల్స్. ఇది డిఫరెంట్ క్యారెక్టర్ కాబట్టి ఈ క్యారెక్టర్ లోకి ఇన్వాల్వ్ అవడానికి కొంచెం టైమ్ పట్టింది. నా క్యారెక్టర్ రంగీలాలో ఆమిర్ ఖాన్ లా ఉండాలని మా డైరెక్టర్ చెప్పారు. ఒక షెడ్యూల్ లో అవురా చిల్లరగాన్నేరా అనే డైలాగ్ ఉన్న సీన్ చేశాం. ఆ సీన్ తర్వాత నుంచి మున్నా క్యారెక్టర్ మీటర్ తెలిసింది. దాన్ని డెవలప్ చేసుకుంటూ నటిస్తూ వచ్చా. – మున్నా క్యారెక్టర్ లో అర్జున్ రెడ్డి వైబ్స్ ఉన్నట్లు కొందరు చెప్పారు. మా మూవీలో నా పిల్లరా అనే డైలాగ్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఈ పోలిక వచ్చింది. అయితే హైదరాబాద్ లో కుర్రాళ్లు అలాగే మాట్లాడుతారు. అర్జున్ రెడ్డి సినిమా తర్వాత ఆ మాడ్యులేషన్ బాగా ఆడియెన్స్ కు



రీచ్ అయ్యింది. సినిమాలో అమ్మాయి నాకు హింట్ ఇచ్చిందా, సతాయించిందా, వద్దన్నదా అనేది మీరు సినిమాలోనే చూడాలి. – ప్రేమలో పూర్తిగా మునిగిన ఓ కుర్రాడి కథే "దీవాన". మనం చాలా ప్రేమ కథలు చూసి ఉంటాం గానీ ఇందులో ఒక కొత్త పాయింట్, ఎమోషన్ ఉంటుంది. ఆ పాయింట్ తో వచ్చే ఇంటర్వెల్ మిమ్మల్ని షాక్ కు గురిచేస్తుంది. కొద్ది నిమిషాలు మీరు అలా ఉండిపోతారు. మేము ట్రైలర్, టీజర్ లో కూడా ఆ పాయింట్ ఎక్కడా రివీల్ చేయలేదు. మనం రియల్ లైఫ్ లో ఎప్పుడో ఒకసారి దీవాన అవుతాం. మా డైరెక్టర్ కూడా ప్రేమలో ఒక దీవాననే. – అల్లు అరవింద్ గారికి మా మూవీ విపరీతంగా నచ్చింది. ఆయన నన్ను పిలిచి కొన్ని సీన్స్ గురించి మాట్లాడారు. ఆ సీన్స్ లో బాగా నటించావని చెప్పారు. ఆయన ప్రశంసలు దక్కడం చాలా హ్యాపీగా ఫీలయ్యాను. నేను చిరంజీవి గారు, విజయ్ దేవరకొండ, నాని, అల్లు అర్జున్...ఇలా అందరి మూవీస్ ఎక్కువగా చూశాను. వారి నటన తాలూకు ప్రభావం నాపై తెలియకుండా ఉందేమో. దీవాన సినిమా చూస్తుంటే మీకు అర్జున్ రెడ్డి మూవీ గుర్తుకురాదు. మున్నా క్యారెక్టర్ లోని హైదరాబాద్ నేటివిటీ, అగ్రెషన్ వల్ల మీకు అలాంటి పోలిక అనిపించిందేమో. ఒక సీన్ డైరెక్టర్ చెప్పినప్పుడు దాన్ని నా పర్సనల్ టచ్ తో, లైవ్ లీగా చేయడానికి ప్రయత్నించాను. నా ఫ్రెండ్స్ బ్యాచ్ గా నటించిన వాళ్లు కూడా ఇక్కడి వాళ్లే. హైదరాబాద్, ఓల్డ్ సిటీ గ్యాంగ్ కలిసి చేసిన చిత్రమిది. – మెయిల్ సినిమా తర్వాత నాకు వస్తున్న ప్రతి అవకాశాన్నీ విలువైనదిగా భావిస్తూ వస్తున్నా. ప్రతి ప్రాజెక్ట్ కు పూర్తి ఎఫర్ట్స్ పెట్టి నటిస్తున్నా. ప్రస్తుతం కల్కి 2 చిత్రంలోనూ నటిస్తున్నా. అలాగే రోమియో జూలియట్ అనే సినిమా చేస్తున్నా.

## 'అరవింద్'తో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రాక్‌స్టార్ అనిరుద్..

సంగీత సంచలనం..రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఆయన తన సొంత ఇండిపెండెంట్ లేబుల్ అల్బుకర్కీ రికార్డ్స్‌తో పాటు యూనివర్సల్ మ్యూజిక్ ఇండియాతో కలిసి చేసిన 'అరవింద్' పాటను రిలీజ్ చేశారు. ఈ కాంబోలో రిలీజైన తొలి పాట ఇది. తెలుగు, తమిళ భాషల్లో ఒరిజినల్ పాప్, హిప్ హాప్ ఆధారంగా రూపొందిన ఈ ట్రాక్‌తో అనిరుద్ తన సంగీత ప్రపంచంలోని పరిధిని దాటి కొత్త ఆధ్యాయాన్ని ప్రారంభించారు. 2012లో విడుదలైన వైరల్ హిట్ 'వై దిస్ కొలవెరి డి' ద్వారా అనిరుద్ దేశవ్యాప్తంగా పాపులారిటీ పొందిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత దక్షిణాదిన జైలర్, కూలీ, విక్రమ్, లియో, దేవర పార్ట్ వన్ వంటి పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. అలాగే 2025లో షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి కూడా సంగీత దర్శకుడిగా అక్కడ కూడా బ్లాక్ బస్టర్ అందుకున్నారు. అనిరుద్..చాలా ఏళ్ల కష్టంతో చిన్న స్థాయి నుంచి అసాధారణ స్థాయికి ఎదిగి అభిమానులతో పాటు సినీ ఇండస్ట్రీ నుంచి కూడా రాక్‌స్టార్ అనే బిరుదుని సంపాదించుకున్నారు. ఇక అరవింద్ పాట విషయానికి వస్తే.. వేగంగా మారుతోన్న డిజిటల్ సంగీత ప్రపంచంలో తన ప్రతిభను నిరూపించుకోవటానికి ఓ ఇండిపెండెంట్ ఆర్టిస్ట్ పడే కష్టాలను ప్రధానంగా ఆవిష్కరించారు అనిరుద్. ఈ పాట కథలో కేంద్రంగా నిలిచే పాత్ర పేరు అరవింద్. అనిరుధ్‌కి ప్రతిబింబంలాంటి పాత్ర ఇది. ఈగో, ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు ఎదురైనా, సంగీతంపై ఉన్న ప్యాషన్‌తో తన జీవితాన్ని పూర్తిగా దానికి అంకితం చేసిన యువ సంగీతకారుడే అరవింద్. ఇప్పటి డిజిటల్ యుగంలో పాటలను విడుదల చేయటం చాలా సులభం. అయితే దక్షిణ భారత సినీ రంగంలో ఇండిపెండెంట్ ఆర్టిస్ట్‌గా ప్రతిభను



నిరూపించుకుంటూ కెరీర్‌ను కొనసాగించడం మాత్రం అంత సులువైన విషయం కాదు. అయినప్పటికీ ఏదో ఒక రోజు తన సంగీతం ప్రేక్షకులను చేరుకుంటుందనే నమ్మకంతో అరవింద్ ముందుకు సాగుతుంటాడు. ఈ సందర్భంగా అనిరుద్ మాట్లాడుతూ "'అరవింద్' అంటే ప్రతి ఒక్కరిలో ఉండే ఓ తరహా వ్యక్తిత్వమే. మన అందరి జీవితాల్లో ఓ అరవింద్ ఉంటాడు. అయితే తన ప్రతిభను చూపించడానికి ఒక్క అవకాశం కోసం ఎదురుచూస్తోన్న ఓ స్వతంత్ర కళాకారుడి కథను ఈ పాట చెబుతుంది. అలాగే నేటి డిజిటల్ ప్రపంచంలో ఉన్న విపరీతమైన పోటీలో పెద్ద స్థాయికి చేరుకునే సమయంలో ఒక ఇండిపెండెంట్ ఆర్టిస్ట్ ఎదుర్కొనే సవాళ్లను ఇది చూపిస్తుంది" అన్నారు. ఈ పాటకు అనిరుధ్‌కు వ్యక్తిగతంగా కనెక్టింగ్‌గా ఉంటుంది.



## దుల్కర్ సల్మాన్ స్టయిలీష్ అవతార్ 'ఐ యామ్ గేమ్' ఆగస్టు 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ఐ యామ్ గేమ్' నుంచి తాజాగా విడుదలైన పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొత్త పోస్టర్‌లో దుల్కర్ సల్మాన్ అత్యంత స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచారు. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్, ఈ చిత్రాన్ని ఆగస్టు 20, 2026న ఓనం కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ప్రస్తుతం చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్, ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి షహబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ కథా రచన, స్క్రీన్‌ప్లే అందించారు. దక్షిణ భారత దేశంలోని వందకు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన 'ఐ యామ్ గేమ్', ప్రస్తుతం మలయాళ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. ఇండస్ట్రీలోనే భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ తన కెరీర్‌లో ఇప్పటివరకు కనిపించని అత్యంత స్టైలిష్, మాస్ అవతార్‌లో కనిపించబోతున్నారు. మెగా బ్లాక్‌బస్టర్ 'లోకా' తర్వాత వేఫరర్ ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం ఇదే. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, సెకండ్ లుక్ పోస్టర్లకు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభించింది. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌లో ఆంటోని వర్గీస్, మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారి, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తుండగా, యాక్షన్ సన్నివేశాలను ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్స్ అన్‌బరివ్ రూపొందిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్డీఎక్స్' తర్వాత నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న తదుపరి చిత్రం కూడా ఇదే. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానున్న 'ఐ యామ్ గేమ్', ప్రేక్షకులకు భారీ స్థాయి యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించడానికి సిద్ధమవుతోంది.

# 'బిచ్చగాడు' కంటే 'వంద దేవుళ్ళు' విజయం సాధించాలని కోరుకుంటున్నాను..

## 'వంద దేవుళ్ళు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిహారిక కొణిదెల

విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామంజనేయులు జవ్వాజీ నిర్మించిన చిత్రం 'వంద దేవుళ్ళు'. ఈ మూవీలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్ ధీషన్, లిజోమోల్ జోస్, కరుణాస్, శక్తి, కావ్య అనిల్ ముఖ్య పాత్రలను పోషించారు. 'బిచ్చగాడు' తరువాత దర్శకుడు శశితో విజయ్ ఆంటోని చేసిన ఈ చిత్రం జూన్ 19న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మేరకు సోమవారం నాడు మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగా ప్రొడ్యూసర్ నిహారిక కొణిదెల, దర్శకుడు త్రినాథరావు నక్కిన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. 'శశి గారు 20 ఏళ్ల నన్ను మ్యూజిక్ దర్శకుడిగా పరిచయం చేశారు. పదేళ్ల క్రితం శశి గారు 'బిచ్చగాడు' చిత్రంతో హీరోగా నాకు కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ 'వంద దేవుళ్ళు' అంటూ మేం రాబోతోన్నాం. శశి గారు కథ చెప్పిన తరువాత నేను ఎంతో ఏడ్చేశాను. నాకు కన్నీళ్లు మాత్రం ఆగలేదు. నా పాత్ర చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. 'బిచ్చగాడు' నుంచి నాతో ప్రయాణిస్తున్న భాష్య శ్రీ గారికి థాంక్స్. శశి గారు ఈ మూవీతో కొత్త టెక్నికల్ టీంను పరిచయం చేశారు. 'వంద దేవుళ్ళు' మూవీని సుబ్బారెడ్డి గారు, మైత్రి శశి గారు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. నా నిర్మాత ఫాతిమా గారికి థాంక్స్. జూన్ 19న రాబోతోన్న మా 'వంద దేవుళ్ళు' తెలుగు ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ .. "వంద దేవుళ్ళు' మూవీని ఆల్రెడీ నేను చూశాను. శశి గారు తీసిన 'శ్రీను' మూవీ చూసి నేను వెక్కి వెక్కి ఏడ్చాను. ఆయన 'బిచ్చగాడు' లాంటి గొప్ప సినిమాని తీశారు. ప్రతీ ఒక్కరూ హార్ట్ పెట్టి మూవీకి పని చేసినట్టుగా కనిపిస్తోంది. పెళ్లి అయితే, పిల్లల్ని కంటే అమ్మాయి అమ్మగా మారిపోతుంది. అయితే అమ్మలోనూ అమ్మాయి ఉంటుంది. అదే పాయింట్‌ను గొప్పగా చూపించారు. స్వాసిక గారు చాలా అద్భుతంగా నటించారు. అజయ్, కావ్య అందరూ చక్కగా నటించారు. 'వంద దేవుళ్ళు' గొప్పగా ఉంటుంది. ఆలోచన రేకెత్తించేలా సినిమా ఇలా రావడం ఆనందంగా ఉంది. ఈ మూవీ పెద్ద



అనే టైటిలే నాకు చాలా బాగా నచ్చింది. టైటిల్‌తోనే అందరినీ ఆకట్టుకున్నారు. విజయ్ ఆంటోని గారు చేసే ప్రతీ సినిమాలో అద్భుతమైన కంటెంట్ ఉంటుంది. ఆయన దర్శకుడు, హీరో, నిర్మాత, ఎడిటర్, మ్యూజిక్ డైరెక్టర్ ఇలా ఎన్ని ఉన్నా.. అన్నింటికంటే కూడా ఆయన ఒక మంచి వ్యక్తి. ఆయన్ను కలిసి మాట్లాడాక మరింత గౌరవం పెరిగింది. ఈ చిత్రంలో ఫ్యాన్ నుంచి టీ కప్పు వరకు అన్నింటికీ ఓ ఇంపార్టెన్స్, ఓ కారెక్టర్ ఉంటుంది. ఎంత ఎమోషనల్‌గా ఉంటుందో.. అంతే వినోదాత్మకంగా ఉంటుంది. విజయ్ ఆంటోని గారి పాత్ర ఎంతో ఉంటుంది. కమర్షియల్ అంశాలతోనే గొప్పగా చిత్రాన్ని మలిచారు. అమ్మను కలిగిన ప్రతీ ఒక్కరూ 'వంద దేవుళ్ళు' సినిమాని చూడాలి. 'బిచ్చగాడు' కంటే 'వంద దేవుళ్ళు' విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ .. 'విజయ్ ఆంటోని గారి సినిమాలంటేనే యూనిక్ కంటెంట్ ఉంటుంది. ఆయన ఎలాంటి సబ్జెక్ట్ చేసి ఉంటారా? అని తెలుసుకునేందుకు అయినా సినిమాని చూస్తుంటాను. కంటెంట్‌ని మాత్రమే నమ్ముకుని ఆయన చిత్రాలు చేస్తుంటారు. 'వంద దేవుళ్ళు' కోసం ఇక్కడకు విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత ఫాతిమా విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. "వంద దేవుళ్ళు' ఈవెంట్‌కు వచ్చిన నిహారిక గారికి, త్రినాథరావు నక్కిన గారికి థాంక్స్. శశి గారు, విజయ్ ఆంటోని గారు కలిసి చేసిన 'వంద దేవుళ్ళు' అందరినీ ఆకట్టుకుంటుంది. భాష్య శ్రీ గారు మా ఇంట్లోనే స్క్రిప్ట్ డబ్బింగ్ వర్షెన్ కంప్లీట్ చేస్తుంటారు. జూన్ 19న మా సినిమా రిలీజ్ కాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను' అని అన్నారు.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380